స్థాపితము 1926 రిజిష్టర్ నెం. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 285 * హైద్రాబాదు 31—10—1963 గురువారం * 4 పేజీలు 7 నయాపైసలు

102232

రు. 44.12 కోట్లు వసూలు

నాగపూరు, అక్టోబరు 30

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొదటి ఆరు నెలలలో చిన్న మొత్తాల పొదుపు పథకం క్రింద రు. 44.12 కోట్లు వసూలైంది. మామూలుగా వసూళ్లు మందకొడిగా ఉండే కాలం ఇది. అయినా గత సంవత్సరము మొదటి ఆరు నెలల్లో వసూలైనదాని కంటే ఈ సంవత్సరము మొదటి ఆరు నెలలలో రెట్టింపు సొమ్ము వసూలు అయ్యింది. ఈ సంవత్సరం కూడా వసూళ్ళు గత సంవత్సరాలలో బాగా చురుగ్గా సాగితే ఈ పథకం క్రింద వసూలు అయ్యే మొత్తం బడ్జెటులో నిర్ణయించిన రు. 105 కోట్లకు మించగలదని ఆశించబడుతోంది.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సికింద్రాబాదు

ఫర్నిచర్ యొక్క గొప్ప వేలం

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సికింద్రాబాద్‌కు సంబంధించిన కౌంటర్లు, టేబుల్స్, కుర్చీలు, బెంచీలు, స్టూల్స్ అలమారాలు మొదలగు నట్టివి ఒక శతాబ్దపు కాలమునకుపైగా వున్నట్టి సీజర్డ్ ఫర్నీచర్ 3.11.1963 ఆదివారం ఉదయం 11.00 గం. బ్యాంక్ ఆవరణలో బహిరంగ వేలం ద్వారా అమ్మబడును. క్యాంటిన్లకు, ఆఫీసులకు, బ్యాంకులకు తగియున్నది. ఈ అపూర్వఅవకాశాన్ని పోగొట్టుకొనకండి. పాటలో గెలుపొందినవారు వేలం ప్రదేశమున పాట మొత్తము మరి యు 5 శాతం కమీషన్ చెల్లించి ఫర్నిచర్‌ను తీసుకొని వెళ్ళవలెను.

ఆర్. ఆర్. అక్వనీర్స్, రిజిష్టర్డు, గవర్నమెంట్.
లోవిఖానారోడ్, ఉస్మానిగంజ్ ఎదుట హైద్రాబాద్ (ఆం. ప్ర)

దక్షిణ మండలగ్రిడ్ సలహాసంఘం వంయేది

రాష్ట్రాల విద్యుత్పథకాల నిర్వహణ, విద్యుత్తు పంపిణీల్లో దాని అజ్మాయిషీ లేదని శ్రీ ఎ.సి.

హైద్రాబాదు, అక్టోబరు 30

దక్షిణ రాష్ట్రాలకై ఒకే విద్యుత్ సరఫరా మండలాన్ని ఏర్పాటు చేయాలని బెంగుళూరు సమావేశములో తీసుకున్న నిర్ణయము ప్రకారము ఈ దక్షిణ మండల గ్రిడ్ సలహా సంఘముగానే వ్యవహరిస్తుందని అంత మాత్రాన ఆయారాష్ట్రాల విద్యుత్పాథకాల అమలుకుగాని విద్యుత్తు పంపిణీకి ని దాని ఆటంకం ఏమీ ఉండదని రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడు తెలియజేశారు.

దక్షిణ మండల గ్రిడ్ ఏర్పాటుకు నిర్ణయము తీసుకోబడిన బెంగుళూరు సమావేశానికి హాజరై నేమ రాష్ట్రానికి తిరిగి వచ్చిన మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ దక్షిణ మండల గ్రిడ్ అంటే అన్ని రాష్ట్రాల విద్యుదుత్పత్తినీ ఒకేచోటికి చేర్చవలసిన అవసరం ఏమీ లేదన్నారు.

ప్రస్తుతము దక్షిణాది రాష్ట్రాలలో ఏ రాష్ట్రానికీకూడా పొరుగు రాష్ట్రానికి సహాయపడినట్లయితే దుకు వీలైనంత అదనపు విద్యుదుత్పత్తి లేదనీ ఎక్కడైనా హఠాత్తుగా విద్యుదుత్పత్తి గాని సరఫరాగాని దెబ్బతిన్నప్పుడు గ్రిడ్ ఆదుకుంటుందనీ మంత్రి తెలియజేశారు.

బెంగుళూరు సమావేశంలో నైవేలీ విద్యుచ్ఛక్తి విషయం ప్రధానముగా ఆలోచనకు వచ్చిందనీ కూడా మంత్రి తెలిపారు. ఈ నైవేలీ ప్రాజెక్టును కేంద్ర వ్యయంతో నిర్మిస్తున్నారు కాబట్టి శక్తుడ ఉత్పత్తి అయ్యే విద్యుత్తును దక్షిణ రాష్ట్రాలన్నింటికి అందజేయాలన్న డిమాండుఉన్నదట. అయితే ఈ డిమాండు ఎవరు తెచ్చినదీ మంత్రి శ్రీ ఎ.సి. వెల్లడించలేదు. 1953 ఒప్పందం ప్రకారం పదేళ్ల పాటు ఐదుపాయింట్ల వద్ద మద్రాసురాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయాల్సి ఉంది. ఈ ఒప్పందానికి కట్టుబడి మద్రాసు రాష్ట్రం విద్యుత్తును సప్లయిచేయలేదు. ఐదుపాయింట్లవద్ద కాకుండా ఒక్క పాయింటువద్దనే మద్రాసు విద్యుత్తును సప్లయి చేస్తున్నది. చిత్తూరుపాయింటువద్ద సప్లయి అవుతున్న 2.51 మెగావాట్లకు బదులు 6 మెగావాట్ల వరకూ కొన్నాళ్ళు సప్లయి చేయాలని మద్రాసు రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రభుత్వము అభ్యర్థించింది కూడా అని శ్రీ ఎ. సి. తెలిపారు.

డా॥ ధర్మతేజకు కేబుల్

డా॥ జయంతి ధర్మతేజ రామగుండము వద్ద ధర్మల్ స్టేషన్ నిర్మాణానికి తెలిపిన సంసిద్ధతను కేంద్ర సమ్మతించిన విషయం ప్రస్తుతం అమెరికాలో ఉన్న డా॥ తేజకు రాష్ట్ర ప్రభుత్వము కేబుల్ ద్వారా తెలియజేశారని కూడా శ్రీ ఎ. సి. తెలిపారు. వెంటనే హైద్రాబాద్ వచ్చి ప్రాజెక్టు నివేదికను అందించాల్సిందిగా కూడా ఆయనను ఆ కేబుల్‌లో కోరారు. డాక్టర్ తేజ ఈ ధర్మల్ కేంద్రాన్ని 30 నెలల్లో నిర్మించి నడిపిస్తానని కూడా తెలిపి ఉన్నారు.

వీరసావర్‌కర్ రోడ్

సుల్తాన్‌బజార్ – కాచీగూడా చౌరాస్తా రోడ్డుపేరు మార్చాలని సూచన

హైద్రాబాద్, అక్టోబర్ 30

సుల్తాన్ బజార్ గ్లాకుటవర్ నుండి కాచీగూడాచౌరాస్తా వెళ్ళేరోడ్డును వీర్‌సావర్కర్ రోడ్డుగా పేరు పెట్టేందుకు కమీషన్ అభిప్రాయం స్వీకరించేనిమిత్తం హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వర్క్సు కమిటీకి నివేదించినది

డిప్యూటీ మేయర్ శ్రీ కొండల్ రెడ్డి అధ్యక్షస్థానంలో ఉన్నారు.

గౌలిగూడా బస్ డిపోవద్ద ఉన్న శ్మశాన వాటికను మూసివేయాలన్న హౌజు కమిటీ తీర్మానాన్ని సభఆమోదించింది.

నవం 2 న ఢిల్లీకి సౌవన్నఫామా రాక

న్యూఢిల్లీ, అక్టో 30

లావోస్ ప్రధాని సౌవన్న ఫామా నవంబరు 2 వ తేదీ ను డి ఐదు రోజుల పాటు భారత దేశాన్ని పర్యటిస్తారు. సౌవన్నఫామా మాస్కో నుండి 2 వ తేదీన ఢిల్లీకివచ్చి 6 వ తేదీన తమదేశానికి వెళ్ళిపోతారు.

శ్రీమతి బండారునాయకే

న్యూఢిల్లీ, అక్టో 30

సింహళ ప్రధానమంత్రి శ్రీమతి బండారునాయకే మాస్కోనుండి సింహళంవెళ్తూ రేపుఢిల్లీలో ఆగుతారు. ఆమె విమానాశ్రయంలో ఒక గంట సేపు ఉంటారు.

నిజాం కళాశాల ఆర్ట్సు అసోసియేషన్ ప్రారంభోత్సవం నవంబరు 1వ తేదీ పగలు 3 గంటలకు కళాశాలలోని సాలార్ జంగ్ హాలులో జరుగుతుంది. డా॥ ఆస్టర్ గార్డు ప్రారంభోపన్యాసమిస్తారు.

యు.పి. మంత్రివర్గంలో మార్పులు. చేర్పులు

కేంద్ర కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు ఆందోళన

న్యూఢిల్లీ, అక్టో 30

కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డు గత రాత్రి సమావేశమై ఉత్తర ప్రదేశ్‌లోమంత్రివర్గములోనిమార్పులు ఆర్గురు పార్లమెంటరీ కార్యదర్శుల నియామకం వ్యవహారాలు చర్చించింది.

ఈ మార్పులు గాని పార్లమెంటరీ కార్యదర్శుల నియామకంగాని పార్లమెంటరీ బోర్డుతో సంప్రదించకుండానే జరిగినట్లు పార్లమెంటరీబోర్డు ప్రతినిధి ఒకరు తెలిపారు.

యు. పి. మంత్రివర్గంలో శ్రీమహావీర్ ప్రసాద్ శ్రీ వాత్సవాను చేర్చుకొని అవసరమనుకుంటే శ్రీరామమూర్తినిగాని లేదా శ్రీకైలాస్ ప్రకాశ్‌ను గాని తన ఇష్టాన్ని బట్టి చేర్చుకొనేందుకు యు. పి. ముఖ్యమంత్రిణి శ్రీమతి సుచేతా కృపలానీకి పార్లమెంటరీ బోర్డు అనుమతించింది. అయితే శ్రీమతి కృపలానీ శ్రీ వాత్సవాను వదిలివేసి పార్లమెంటరీబోర్డుకు తెలుపకుండానే శ్రీరామమూర్తిని శ్రీకైలాస్ ప్రకాశ్‌ను చేర్చుకుంది.

పార్లమెంటరీ బోర్డుతో సంప్రదించకుండా యు. పి. మంత్రివర్గంలో చేర్పులు, మార్పులు చేయవద్దని కాంగ్రెసు అధ్యక్షుడు అక్టోబరు 14న ఒక లేఖద్వారా శ్రీమతికృపలానీనికోరారు

తిరిగి కేంద్ర పార్లమెంటరీ బోర్డు ఈపారి సమావేశమైనప్పుడు యు. పి. మంత్రివర్గ వ్యవహారం చర్చకు రాగలదు. ఈలోగా జైపూర్ ఎ.ఐ.సి.సి. సెషన్ సందర్భంగా యు. పి. ముఖ్యమంత్రితోనే ఈ విషయాల్ని పార్లమెంటరీబోర్డువారు చర్చించ గలరని తెలుస్తున్నది.

సత్వపంరాష్ట్రానికంతకూ పంచాయతిరాజ్ విస్తరణ

తోట్ల వల్లూరు సమితిని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వెల్లడి

విజయవాడ, అక్టో 30

కృష్ణా జిల్లా తోట్ల వల్లూరు పంచాయతి సమితికి నిన్న ముఖ్యమంత్రి శ్రీ ఎస్. సంజీవరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. ఈ పంచాయతి సమితిలో 30 మంది సభ్యులున్నారు. వీరు 23 పంచాయతులకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

ప్రభుత్వంకన్న స్థానికాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడానికి సమితులే సమర్థవంతంగా పనిచేయగలవని విశ్వసిస్తున్నందున పంచాయతీరాజ్ కార్యక్రమాన్ని మొత్తంరాష్ట్రానికి వ్యాప్తి చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందనీ వీలున్నంత త్వరలో ఈ విస్తరణ కృషి జరుగుతుందనీ తోట్ల వల్లూరు సమావేశంలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తెలియజేశారు

స్థానికపథకాల్ని పంచాయతిసమితులు చేపట్టి నిర్వహించగలిగితే నాగార్జున సాగర్, పోచంపాడు, శ్రీశైలంవంటి భారీ ప్రాజెక్టుల నిర్వహణకు ప్రభుత్వం శ్రద్ధాసక్తుల్ని కేంద్రీకరించవచ్చునని కూడా ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ఈ భారీ ప్రాజెక్టులు రాష్ట్రానికి దేశానికీ కూడా ప్రయోజనాన్ని సాధించే ప్రాజెక్టులన్నారు.

సమితి ప్రారంభోత్సవ సూచకంగా ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఒకదీపం వెలిగించారు. విభేదాలు విస్మరించి సమితి అధ్యక్షునితో కలిసి మెలసి పని చేయాల్సిందిగా ఆయన సమితి సభ్యులను కోరారు.

ఈ సమావేశానికి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. ఆరోగ్య శాఖామంత్రి శ్రీ వై. శివరామప్రసాద్, మద్యనిషేధ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావులు కూడా హాజరయ్యారు. సమితి అధ్యక్షుడు శ్రీ గుత్తి రాజారావు స్వాగతం చెప్పారు.

కుశినగర మహాపరి నిర్వాణస్తూప పతనం

లక్నో, అక్టో 30

ఉత్తరప్రదేశ్ దేవరియా జిల్లాలోని కుశినగరంలో ఉన్న బౌద్ధ స్తూపం పైభాగం కూలిపోయింది. బుద్ధుడు మహాపరి నిర్వాణం చెందిన ప్రదేశంలో ఈ మహాస్తూపం నిర్మించారు. క్రీస్తుపూర్వం 543 లో ఈ స్తూపం నిర్మాణం జరిగింది. మల్ల వంశ రాజులే స్తూపం నిర్మాణానికి పూనుకొని విశ్వవిఖ్యాతమైన ఈ కుశినగర మహాస్తూపం సకల శిల్ప సంపత్తితో అందజేశారు.

ఈ కుశినగర బౌద్ధారామాన్ని అశోకుడు తన కాలంలో పునరుద్ధరించినట్లు నిదర్శనాలు ఉన్నాయి. 1910 నుండి ఈ స్తూపాన్ని కేంద్ర ప్రభుత్వ పురావస్తు శాఖ నిర్వహిస్తున్నది. 1934 లో ఒక రిక్టైరైన బర్మా మేజిస్ట్రేటు 29 చేరూపాయలు వ్యయపరిచి స్తూపానికి బంగారునీరు పూయించారు. ఆ బంగారు నీరు కూడా క్రమముగా వన్నె తరిగి పోయింది.

పురావస్తుశాఖవారి నిర్లక్ష్యం వల్ల ఇప్పుడీస్తూపం కూలిందనీ అక్టోబరు 4వ తేదీననే స్తూపం పడిపోయిందనీ తెలుస్తున్నది.

ఈ విషయమై నిన్న శ్రీ మదన మోహనవర్మ ఉత్తర ప్రదేశ్ విధాన సభలో ప్రభుత్వ దృష్టి నాకర్షిస్తూ ఒక ప్రతిపాదనతేగా ఈవ్యవహారంరాష్ట్రానికి చెందినది కాదనీ కేంద్ర బాధ్యత లోనిదనీ స్పీకర్ తోసి పుచ్చారు.

కరీంనగరం జిల్లాలో పంటలకు నష్టం

కరీంనగరు, అక్టో 30

వర్షాలు ఆలస్యంగా పడటము వల్ల కరీంనగరంజిల్లాలోపంటలు దెబ్బతిన్నాయని కరీంనగరంజిల్లా పరిషత్తు చైర్‌మెన్ శ్రీ విజయరంగారావు తెలుపుతున్నారు.

ఈమధ్య ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షాలవల్ల వరి, మిరప, జొన్నచేలు దెబ్బతిన్నాయి. రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వము ఈ జిల్లా రైతుల ఆదుకొనాలని వీరు కోరుతున్నారు.

గ్రామాల్లో రేడియో సెట్లకు కనెక్షన్ ఫీజు

వచ్చేసంవత్సరం అమలు కాదని కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టో 30

గ్రామప్రాంతాల్లోని రేడియో సెట్లకు అనుమతిపబడిన కనెక్షనల్ రేడియోఫీజు విధానం వచ్చేసంవత్సరానికి విస్తరించబడదని నేడు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

గ్రామాల్లో రేడియోసెట్లకు రూ. 10 లు ఫీజు వసూలుచేసే విధానం ఈ సంవత్సరం డిసెంబరు 31 లో అంతమౌతుంది.

సమాజాభివృద్ధికి మహిళల ముందంజ

ఆవశ్యకమని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఉద్ఘాటన

[మా విలేఖరి] నిజామాబాద్, అక్టో 30

మహిళలకు రాజకీయ చైతన్యం అవసరమని వీరు కేవలం తమ సంసారాల సరిదిద్దుకొనడంతోనే తృప్తిపడక పంచాయత్ కమిటీలకు కూడా ఎన్నికయి దేశ వ్యవహారాల సరిదిద్దాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి కోరారు.

నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ మహిళా రాజకీయ మహాసభలకు వీరు నేడు ప్రారంభోత్సవంచేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి ఈ సభలకు అధ్యక్షత వహించారు.

లాన్ హాలులో ప్రారంభమైన ఈ సభలకు జిల్లా అన్నిప్రాంతాల నుండి అధికసంఖ్యలో మహిళలు హాజరయినారు. శ్రీమతి కమలాకృష్ణారెడ్డి స్వాగతప్రసంగాన్ని సమర్పించారు. ఈ సభలందు ప్రసంగించిన నిజామాబాద్ జిల్లా పరిషత్ చైర్‌మెన్ మన రాష్ట్రమందు మహిళలు అన్ని రంగాలలో ముందంజవేయాలని అప్పుడే సమాజం బాగుపడుతుందని దేశ ప్రగతికి కాంగ్రెసు సిద్ధాంతాల ప్రచారానికి వీరు కృషిచేయాలని కోరారు.

శ్రీమతి ఖాతిజా ఆలం ఖుంకామరీ మాట్లాడుతూ ఎ. ఐ. సి. సి. పి. సి. ల లోవలె జిల్లాస్థాయిలో కూడా కాంగ్రెసులో మహిళా విభాగాల ఏర్పరచడం ఇకముందు జరుగుతుందని అందుకు ప్రయత్నము చేయబడుతుందని తెలిపారు. మహిళలు దేశ స్వాతంత్ర్యోద్యమములో పాల్గొని జాతిని చైతన్యవంతము చేశారని ఇట్టి సభలు రాజకీయ జాగృతిని కలిగించడానికి తోడ్పడుతాయన్నారు. ఇంకామాణిక్యాంబ జయమ్మ శ్రీదేవి మాట్లాడారు.

రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి శ్రీ వై. శివరామప్రసాద్ మహిళల అభివృద్ధే దేశాభివృద్ధని మహిళలు సమాజ వికాసానికి కృషి చేయాలని సలహా ఇచ్చారు.

ఈ సభలకు అధ్యక్షత వహించిన రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రిణి సమాజాభివృద్ధికి స్త్రీలు నిర్వహించవలసిన పాత్ర ఎంతో ఉన్నదన్నారు. స్త్రీలలో అసమాన శక్తి త్యాగం నివిడీకృతమై ఉన్నదని కాంగ్రెసు సందేశాన్ని సిద్ధాంతాలను పల్లెపల్లెకూ మహిళలు అంద చేయాలని కోరారు.

యోజన గంధిరెడ్డి సందేశాలనదివి వినిపించగా శ్రీమతి ప్రభాదేవి కృతజ్ఞతల చెప్పారు.

ఈ సభలలో పాల్గొనుటకు యల్లారెడ్డినుండి వస్తున్న జీపు ప్రమాదానికి గురై అందున్న పదిమంది మహిళలకు గాయాలు తగిలినవి. వీరు ఆస్పత్రిలో చికిత్స పొందారని తెలుస్తున్నది.

ఇరిగేషన్ ప్రాజెక్టుల ఫలితాల మదింపు

రాష్ట్రాలకు ప్రణాళికా సంఘం సూచన

న్యూఢిల్లీ, అక్టో 30

ఐదేళ్ళ క్రిందట అమలులోకి వచ్చిన భారీ, మధ్యరకం ఇరిగేషను ప్రాజెక్టుల ప్రగతిని పరిశీలించి, వాటిని మంజూరు చేసినప్పుడు ఆశించిన ఫలితాలు సాధించినదీ, లేనిదీ మదింపు చేయని ప్రణాళికారచనాసంఘం రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది.

ఆ ప్రాజెక్టుల క్రింద పంట పద్ధతులుగాని సేద్యపు నీటి వినియోగ విధానముగాని మొదట్లో నిర్ణయించిన పద్ధతిలోనే వున్నదీ లేక భిన్నంగా వున్నదీ రాష్ట్ర ప్రభుత్వాలు పరిశీలించాలని ఆ లేఖలో సూచించారు.

నీటి తీరువారేట్లు, నిర్బంధ ఇరిగేషను సెస్సు, అభివృద్ధి పన్ను మదింపు చేసి ప్రాజెక్టు నివేదికలలో పేర్కొన్న మొత్తాలకు సరిగా ఉన్నదీలేదీకూడా రాష్ట్రాలు పరిశీలించాలి. పరిశీలనా ఫలితాలను ఈ సంవత్సరాంతంలోగా ప్రణాళికా రచనా సంఘానికి అందచేయాలి.

ఇరిగేషను ప్రాజెక్టులవల్ల లభ్యమైన సాగు సౌకర్యాలను సమన్వయపరిచి సద్వినియోగం చేసుకునే విషయాన్ని చర్చించడానికి ప్రణాళికా రచనా సంఘం యింతకు ముందు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఇంజినీరింగు నిర్మాణాల వ్యయంతోపాటు, సేద్యపు నీటి సౌకర్యాలను పూర్తిగా వినియోగించుకోడానికి వ్యవసాయం, యితర అభివృద్ధి కార్యక్రమాలకు కూడా అంచనా తయారు చేయాలనీ, ఆ రెండింటి అంచనాలనూ రాష్ట్ర ప్రభుత్వాలు పరిశీలించాలనీ, వ్యవసాయ కార్యక్రమాలకు అగుబాటు అగునట్లు ప్రాజెక్టుల ప్రాంతపు కార్యక్రమాలని మార్చాలనీ ఆ సమావేశంలో సూచించారు.

ఆదోనిసరి .ల్‌లో ఒకరిహత్య, మరొకరికి గాయాలు

హైద్రాబాదు, అక్టో 30

కర్నూలు జిల్లా ఆదోని తాలూకాలో గత సోమవారం రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఒకరు హత్య చేయబడినారని, మరొకరికి గాయాలు తగిలాయని ఇక్కడి పోలీస్ ప్రధాన కార్యాలయానికి సమాచారమందింది.

రాదూర్ గ్రామానికిచెందిన నారాయణ మరో 11మంది దాడిచేసి నిరోని గోవిందును చంపారని, నిరోని దుడుసు గాయపరచారని కౌతాలమ్ పోలీస్ స్టేషన్‌కు మూడు మైళ్ళదూరములో ఈ ఘర్షణ జరిగినదని తెలుస్తున్నది ఈ గ్రామానికి సాయుధపోలీస్ పరిస్థితుల అదుపు చేయడానికి పంపబడినది, ఈ కేసు దర్యాప్తు సాగుతున్నది.

వెనుకబడిన తనానికి ఆర్థిక ప్రాతిపదిక

మైసూర్ ప్రభుత్వ నిర్ణయం

మంగ్లూర్, అక్టో 30

కుల ప్రాతిపదికపైన గాక ఆర్థిక ప్రాతిపదిక పైననే పదైనా వర్గము వెనుకబడి ఉన్నదీ లేనిదీ నిర్ణయించడానికి మైసూరు ప్రభుత్వం నిర్ణయించినదని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప తెలిపారు.

శ్రీకపూర్ చంద్ శ్రీమాల్

హైద్రాబాదు, అక్టోబరు 30

హైద్రాబాదు స్టాటుఎక్సుచేంజి గవర్నింగ్ బోర్డు 1963-64సంవత్సరానికి కపూర్ చంద్ శ్రీమాల్‌ను అధ్యక్షునిగా తిరిగి ఎన్నుకున్నది. ఈ ఎన్నిక ఏకగ్రీవముగా జరిగింది.

మహారాష్ట్రలో పబ్లిక్ సెలవులు

బొంబాయి, అక్టోబర్ 30

మహారాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సెలవుల సంఖ్యను 28 నుండి 18కి వచ్చేసంవత్సరం నుండి తగ్గించుటకు మహారాష్ట్ర మంత్రి మండలి నిర్ణయించింది.

దేశ ఆర్థిక పరిస్థితిపై టి.టి.కె. ప్రకటన

న్యూఢిల్లీ, అక్టో 30

ఆర్థికమంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి పార్లమెంటు వచ్చే సమావేశములో దేశఆర్థికపరిస్థితిని గూర్చి ప్రధానమైన ప్రకటన ఒకటి చేయగలరని అందు ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి తాము ఇప్పటివరకు తీసుకొన్న ముందు తీసుకోబోయే చర్యల వివరించగలరని తెలుస్తున్నది.

ఎరువుల ఉత్పత్తి స్థాయిని హెచ్చించాలి

కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి పిలుపు

న్యూఢిల్లీ, అక్టోబరు 30

ఇప్పటికన్నా శీఘ్రతరంగా ఎరువుల ఉత్పత్తిని హెచ్చించాలని అప్పుడే మన దేశమందు ఎరువులూ రసాయనికాల ధరలు తగ్గించవచ్చని ఉక్కు భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు పేర్కొన్నారు.

ఇక ఆర్గానిక్ కెమికల్ పరిశ్రమల అభివృద్ధి సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం భవిష్యత్తులో మన దేశ మందు ఏర్పరచే ఎరువుల ఫ్యాక్టరీలను భారతీయ సాంకేతికజ్ఞులు స్వదేశంలో తయారయ్యే యంత్ర సామగ్రితోనే ఏర్పరచాలని ప్రభుత్వ అభిమతమని తెలిపారు. ఈ దృక్కోణముతోనే ఎరువుల ఉత్పత్తి పథకాలకు ప్రభుత్వం చేయూతనివ్వగలదన్నారు.

రూర్కెలా ఎరువుల కర్మాగారము స్థాపన మన దేశంలో ఎరువుల ఉత్పత్తి యందు గణనీయ ఘట్టమని అన్నారు శ్రీ సుబ్రహ్మణ్యం. —....

కైరాన్ విచారణ బహిరంగంగా జరుగాలి

చండీఘర్, అక్టో 30

పంజాబ్‌లోని ప్రతిపక్షాల ఐక్య కూటమి [illegible] కైరాన్‌పై చేయబడిన ఆరోపణలు బహిరంగంగా విచారింపబడాలని ఈ విచారణ సమయంలో కైరాన్ ఏఅధికార పదవులందు ఉండరాదనికోరింది.

జాతీయ సెకండరీ విద్యావిధానం

దేశమంతటా ఒకే విధంగా వుండాలని అఖిల భారత మండలి సిఫార్సు

న్యూఢిల్లీ, అక్టో 30

జాతీయ సెకండరీ విద్యావిధానం దేశమంతటా ఒకే విధముగా వుండాలని అఖిల భారత సెకండరీ విద్యా వ్యవహారాల మండలి సిఫార్సు చేసింది. భారత ప్రభుత్వ విద్యా సలహాదారు శ్రీ పి. యన్. కిర్పాల్ అధ్యక్షత క్రింద నిన్న సాయంత్రం యిక్కడ ప్రారంభమైన ఈ సమావేశం రెండు రోజులపాటు జరుగుతుంది.

వివిధ రాష్ట్రాలలోనూ, యూనియను ప్రాంతాలలోనూ గణించిన అనుభవం దృష్ట్యానూ, సెకండరీ విద్యపట్ల విద్యావేత్తలు, ప్రజానాయకులు, విశ్వవిద్యాలయాలు వెలిబుచ్చిన అభిప్రాయాల దృష్ట్యానూ, సెకండరీ విద్యావిధానం గురించి ఈ సమావేశం సవివరమైన చర్చలు జరిపి, ఏకగ్రీవముగా ఈ క్రింది సిఫార్సులను చేసింది:

1. ఒకటవ తరగతిలో అరవపట చేర్చుకోబడిన బాల బాలికలకు పాఠశాల విద్య 12 సంవత్సరాలపాటు వుండాలి.

2. ఆ పన్నెండేళ్ళలోనూ చివరి నాలుగేళ్ళకాలం సెకండరీ విద్యాదశ కావాలి.

3. సెకండరీ విద్యాదశ నాలుగేళ్ళలోనూ, రెండేళ్ళతర్వాత హయ్యర్ సెకండరీ పరీక్ష-ఒకటవ భాగం అన్న ఒక పరీక్షను నిర్వహించాలి. అప్పుడు విద్యార్థులు సెకండరీ విద్యాదశలో ప్రత్యేక కోర్సులనూ, విచ్ఛిన్నకరమైన కోర్సులనూ తీసుకోటానికి వీలుంటుంది.

4. సెకండరీ విద్యాదశ అనంతరం నిర్వహించే పరీక్ష హయ్యర్ సెకండరీ పరీక్ష-రెండవభాగం అంటారు.

5. సెకండరీవిద్యాదశ పూర్తయిన విద్యార్థి విద్యాప్రమాణం యించుమించుగా పూర్వపు ఇంటర్మీడియేటు తరగతి విద్యాప్రమాణంలో సమానముగా వుండి పి.యు.సి. లేక ఇతర పూర్వ విద్యాకోర్సు చదవనవసరం లేకుండా మూడేళ్ళ డిగ్రీ కోర్సు చదవడానికి అర్హమయ్యేట్లుగా వుండాలి.

ఈ మార్పునుతడుణమేచేయవచ్చును లేదా, (1) పదేళ్ళ విద్యాతరగతుల అనంతరం, మరో యేటి తరగతులను చేర్చడం, (2) 11 ఏళ్ళ తరగతులకు మరో యేటి తరగతులను చేర్చడము-యిలా రెండు దశలలో చేయవచ్చును. 11 ఏళ్ళ హయ్యర్ సెకండరీ తరగతులుగల పాఠశాలలను ప్రథమ దశ పూర్తి చేసుకున్నట్లుగా పరిగణించవచ్చును. ఈ తరగతులలో ఉత్తీర్ణులైన వారిని మూడేళ్ళ డిగ్రీ తరగతులలోచేర్చుకోనచ్చును. (1) పాత సెకండరీ పాఠశాలలలో 9, 10 తరగతులకూ, హయ్యర్ సెకండరీ పాఠశాలలలో 9, 10 తరగతులకూమా, (2) ప్రీయూనివర్సిటీ తరగతికీ, 11 ఏళ్ళ హయ్యర్ సెకండరీ పాఠశాలలలో 11వ తరగతికీ పాఠ్యక్రమం సమంగా వుండేటట్లు చూడాలి.

3. ఈ మార్పులు హేతుబద్ధమైన గడువులోగా జరగడానికి వీలుగా అన్ని రాష్ట్రాలూ, కేంద్ర పాలిత ప్రాంతాలూ సమర్థమైన చర్యలు తీసుకోవాలి. ఈజాతీయ విద్యా వ్యవస్థకు భిన్నమైన రీతిలో చర్యలు తీసుకోరాదు. ముఖ్యంగా, పది తరగతులున్న పాఠశాలలను 11 తరగతులుగల పాఠశాలలుగా తక్షణం మార్చాలి. పదితరగతులున్న పాఠశాలలలో పదవ తరగతి శిక్షణ పూర్తయిన అనంతరము జరిగే పరీక్షను హయ్యర్ సెకండరీ పరీక్షలో ప్రథమ భాగముగా పరిగణించాలి. పునర్వ్యవస్థీకృతమైన ఈ పద్ధతిలో లేని పాఠశాలలను రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించరాదు. కొత్తవాటి స్థాపనకు అనుమతి నివ్వరాదు.

ఈ సమావేశములో ఈ మండలి నాలుగవ ప్రణాళికలో చేర్చేనిమిత్తం సెకండరీ విద్యావ్యాప్తికీ సెకండరీ విద్యాభివృద్ధికీ సంబంధించిన వివిధ పథకాలను పరిశీలించి సాధించవలసిన లక్ష్యాలను గురించీ ఈ పథకాలకు అవసరమయ్యే సొమ్ము కేటాయింపులను గురించీ సవివరంగా చర్చించింది.

1970-71లో అనగా చతుర్థ పంచవర్ష ప్రణాళిక ఆఖరువాటికి సెకండరీ విద్యాదశకు చెందిన విద్యార్థుల సంఖ్య 102 లక్షల వరకు ఉండగలదని అంచనా. 1965-66 లో సెకండరీ పాఠశాలలలో చేరే విద్యార్థుల సంఖ్య 52 లక్షల వరకు ఉంటుంది. నాలుగవ ప్రణాళికా కాలంలో సెకండరీ పాఠశాలలో ఇలా అదనముగా చేరే విద్యార్థులలో మూడింట ఒకవంతు విద్యార్థులను పాఠశాలలలోనే శిక్షణ పూర్తి అయ్యే కోర్సులలో చేర్చు కొనే ఏర్పాటు చెయ్యడానికి ఉద్దేశిస్తున్నారు. వీటిలో బహుళార్థ సాధక పాఠశాలలో ప్రాక్టికల్ కోర్సులు, జూనియరు సాంకేతిక పాఠశాలలు, పారిశ్రామిక-శిక్షణసంస్థలు, ఇతర మంత్రిత్వశాఖలు దేశంలో ఇతర ప్రభుత్వ శాఖలు లేదా సంస్థలు నిర్వహించే ఇతర శిక్షణ తరగతులు వంటివన్నీ చేరిఉంటాయి. అంటే 33 లక్షల మంది విద్యార్థుల కొరకు సెకండరీ విద్యాదశలో సాధారణ విద్య నిమిత్తం ఏర్పాట్లు జరుగుతాయి.

పాక్ విచ్ఛిన్నకర చర్యలు

సమితి పరిశీలకుల ముందు ఒప్పుకోలు

న్యూఢిల్లీ అక్టో 30

పూంచ్ పవర్ హౌస్‌కు నీరు సరఫరాచేసే కాల్వకు గండి కొట్టినది పాకిస్తానీలేనని సమితి పరిశీలకుల ముందు పూంచ్ విభాగపు పాకిస్తాన్ కమాండరు అంగీకరించారని తెలుస్తున్నది.

పూంచ్ కాలువ ప్రవాహాన్ని మార్చడానికి గూడా పాకిస్తానీలే బాధ్యులని ఈతను ఒప్పుకున్నాడట.

పాకిస్తానీల విచ్

దక్షిణ వియత్నాంపై అమెరికా ఆరోపణ

వాషింగ్టన్, అక్టో 30
లావోస్‌లోని కమ్యూనిస్టు అనుకూల పాథెట్ లావో దళాలకు చైనిక పరికరాలు సప్లయిచేస్తూ ఉత్తర వియత్నాం జెనీవా ఒప్పందాన్ని ఉల్లంఘిస్తున్నదని అమెరికా స్టేట్ శాఖ ఒక ఆరోపణచేస్తూ ప్రకటించింది.

జహీరాబాద్‌లో కాంగ్రెసు పునరుజ్జీవన సంఘం ఏర్పాటు

జహీరాబాద్, అక్టో 30 - ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు, కాంగ్రెస్ సంస్థను పటిష్ఠం చేసేందుకు రామరాజ్ పథకం పురస్కరించుకుని జహీరాబాద్‌లో స్టడీసర్కిల్ నిర్వాహక సంఘం ఒకటి ఏర్పాటయినది. మొదట ఈ సంఘం ప్రాథమిక సభ్యులను చేర్చుకునేపని ప్రారంభిస్తుంది. తొలి సమావేశం త్వరలో జరుగనున్నది. ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించవలసిందిగా శాసన సభ్యులు శ్రీయస్. భాగారెడ్డిని కోరారు.

ప్రతిరోజు 2 ఆటలు:
ఉ॥ 10-30 మరియు 2-30
వరసు స్టుడియోస్
భలేరాముడు
తెలుగు
తా: నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి, గిరిజ.
రాహత్ మహల్
ముషీరాబాద్, హైదరాబాద్.

12 వ సంయుక్త వారం
తప్పక చూడవలసిన చిత్రం
రావల్ ఫిలిమ్స్:
దిల్ హితో హై
జమ్‌ఖుద్ నట్‌రాజ్
సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30.
పిక్చర్ ప్యాలెస్ - నిజామాబాద్
-శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

నేటి రాత్రి
రాజు పేద
★ కొత్త పింటు ★
దర్శకత్వం: బి. ఎ. సుబ్బారావు.
తా: ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, రేలంగి, (కీ. శే.) ఆర్. నాగేశ్వరరావు, లక్ష్మీరాజ్యం, సుధాకర్.
కమల్ - హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.

నేడే ఆఖరిరోజు
ప్రభాత్ అజంతా
హైదరాబాద్ సికింద్రాబాద్.
ఆటలు: 2-45, 6-00, 9-30.

10 వ సంయుక్త వారం
కటంజీ అండ్ ప్రొడక్షన్స్
లక్షాధికారి
సాగర్ - హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
ప్యారడైజ్ - సికింద్రాబాద్
ఆటలు: 6-00; 9-30
లక్ష్మి వరంగల్ మోహన్ నిజామాబాద్
—వాణి విడుదల

శోభకృత్‌నామ సం॥ కార్తిక శు॥ చతుర్దశి రా 11-14 రేవతి రా 7-43 ఉ వ 9-5 మొ: 10-30 వరకు
(శాలివాహన శకము: 9-8-1885)
31-10-1963 గురువారము

" అతఁడు సదివింప వేద వేదాంగ ధర్మ శాస్త్ర రాజనీత్యాదిక సకల విద్యలును గ్రమంబునఁ జదివి యమ్ముని కుమారుఁ డచ్చటన యుండె వ్రతచర్యలందుఁ దగిలి."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

31 అక్టోబరు 1963
గురు వారము

నిరాధారమైన ఆరోపణలు

—(o)—

ఉత్తర సరిహద్దులమీద తాత్కాలికముగా యుద్ధము నిలచి పోయినప్పటికిని కమ్యూనిస్టు చైనా ప్రభుత్వము మన దేశానికి వ్యతిరేకముగా అబద్ధ ప్రచారాన్ని మాత్రము నిలిపివేయలేదు. నాజీ నియంతల రాక్షస పద్ధతులలో కమ్యూనిస్టు చైనా నియంతలు భారత దేశానికి వ్యతిరేకముగా ప్రతి రోజు విద్వేషాన్ని వెలిగక్కుతున్నారు ఒక విధముగా కమ్యూనిస్టు చైనా కార్మిక నియంతల ప్రభుత్వము మనతో ప్రచ్ఛన్న యుద్ధాన్ని కొనసాగించుచున్నదని చెప్పవచ్చును. ముగిడిన కొట్టి మొర్రోయన్న గయ్యాళి తీరున కమ్యూనిస్టుచైనా భారత దేశము మీద లేనిపోని ఆరోపణలు చేయుచున్నది. ఈ నెల 16, 17 తేదీలయందు వరుసగా రెండు ఆరోపణ పత్రాలను కమ్యూనిస్టుచైనా ప్రభుత్వము భారత ప్రభుత్వానికి పంపించినది. కమ్యూనిస్టుచైనా పంపిన యీ రెండు ఆరోపణపత్రాలను, యీ రెంటికి తగిన జవాబును భారత ప్రభుత్వము అక్టోబరు 23 వ తేదీన ప్రకటించినది. కమ్యూనిస్టు చైనా పంపిన రెండు ఆరోపణ పత్రాలు, భారత ప్రభుత్వము తయారుచేసిన సమాధాన పత్రము నిన్నటి పత్రికలలో ప్రకటితమైనవి.

భారతదేశపు వైమానికబలానికి చెందిన విమానాలు కమ్యూనిస్టు చైనా సరిహద్దుల లోనికి చొరబడి కమ్యూనిస్టు చైనా ఆకాశపరిధిని అతిక్రమించుచున్నవట; యిది కమ్యూనిస్టు చైనా యిటీవల పంపిన రెండు ఆరోపణ పత్రాలలోని సారాంశము. అక్టోబరు 16 వ తేదీ పత్రములో భారత వైమానిక బలానికి చెందిన విమానము లఢక్ ప్రాంతములో ఛుసుల్ సమీపానగల సిరిజప్ ఆకాశసీమలోనికి, టిబెట్ ఆకాశ పరిధుల లోనికి చొచ్చుకొని వచ్చినదని కమ్యూనిస్టుచైనా ఆరోపించినది. ఈ ఆరోపణ అసత్యమయినదని నిరూపించడానికి ఒక చిన్న విషయాన్ని ఉదాహరించిన సరిపోగలదు; నిజానికి ఛుసుల్ సమీపానగల సిరిజప్ భారత భూభాగము. భారత భూభాగములో భారత విమానాలు యెగరడము నేరమని యింగిత మున్నవారు ఎవరును అనలేరు; కాని చైనా కమ్యూనిస్టులు అనగలుగుతున్నారు. మొదటి నుండియు చైనా అబద్ధ ప్రచారము యిదే వరుసన జరుగుచున్నది. మన భూభాగాలను తమ భూభాగాలుగా బుకాయించడము, మన విమానాలు మన ప్రాంతములో యెగిరినప్పటికిని తమ ప్రాంతములోనికి చొచ్చుకొని వచ్చినవని మొత్తుకొనడము చైనా కమ్యూనిస్టులకు బాగా అలవాటై పోయినది. ఇటువంటి అబద్ధాలను సృష్టించి పదిసార్లు ప్రచారము చేసినపుడు కనీసము ఒక్కసారి అయినా కనికరము కలిగి ప్రపంచము మోసపోక పోదా అని చైనా కమ్యూనిస్టుల విశ్వాసము.

అక్టోబరు 16, 17 వ తేదీల పత్రాలయందు కమ్యూనిస్టు చైనా చేసిన ఆరోపణలకు భారత ప్రభుత్వము తగిన సమాధానము నిచ్చినది. కమ్యూనిస్టు చైనా చేసిన ఆరోపణలు కేవలము కల్పనలని, అసంగతమైనవని, నిరాధారమైనవని భారత ప్రభుత్వము తన సమాధానములో తీవ్రముగా ఖండించినది. భారత ప్రభుత్వము తన సమాధానములో స్పష్టము చేసినట్లు కమ్యూనిస్టుచైనా పాలకులు తాము జరుపుచున్న దురాక్రమణ చర్యలను కప్పిపుచ్చడానికి భారత ప్రభుత్వముమీద లేనిపోని ఆరోపణలు చేయుచున్నారు. ఉత్తర సరిహద్దులలో యింకను కమ్యూనిస్టుచైనా యుద్ధ ప్రయత్నాలను జరుపుచున్నది; సేనలను మోహరించుచున్నది; కవ్వింపుచర్యలను అమలుపరుచుచున్నది. ఇప్పటికిని పదునాలుగు వేల చదరపు మైళ్ళ భారత భూభాగము కమ్యూనిస్టుచైనా దురాక్రమణలో నున్నది. ఒక వంక వాస్తవిక పరిస్థితి ఈ విధముగా నుండగా మరొకవంక కమ్యూనిస్టుచైనా మనమీద ఆరోపణలు చేయడము చాల విచిత్రమైన విషయము; చైనా కమ్యూనిస్టుల ఆటవిక మనస్తత్వాన్ని నిరూపించడానికి ఇటువంటి నిదర్శనాలు రోజుకొకటి కనబడుతున్నవి.

పాకిస్తాన్‌లో మూడు టెలివిజన్ కేంద్రాలు

ప్రభుత్వ విధానాల ధ్యేయాన్ని తెలియ జేసేందుకు ఏర్పాటు

రావల్పిండి, అక్టో 30
పాకిస్తాన్ ప్రభుత్వం అనుసరిస్తున్న పరిపాలనా విధానాల్లోని సిద్ధాంతాల్ని విస్తృతంగా బహుళ ప్రజానీకానికి అవగాహన పరిచే నిమిత్తం పాకిస్తానులో టెలివిజన్ కేంద్రాలు ఏర్పాటు చేయబోతున్నట్లు అధ్యక్షుడుఅయుబ్ ఖాన్ తెలియజేశాడు.

మొదట్లో కరాచీ, లాహోరు, ఢాకాల్లో ఈ టెలివిజన్ కేంద్రాలే ఏర్పాటవుతాయట.

పాకిస్తాన్ ఉభయ రాష్ట్రగవర్నర్లు కేంద్ర రాష్ట్ర మంత్రులు సమావేశమై ఈ టెలివిజన్ల కేంద్రాలకై ప్రభుత్వ ప్రయివేటు పెట్టుబడులు వినియోగించాలని నిర్ణయించారు.

హోంశాఖ సూపరింటెండెంటు శ్రీ వెంకట్రామయ్య హఠాన్మృతి

హైదరాబాదు, అక్టో 30
రాష్ట్ర ప్రభుత్వ సచివాలయపు హోంశాఖలో సూపరింటెండెంటుగా ఉన్న శ్రీ టి వెంకట్రామయ్య ఈ వేళ మధ్యాహ్నం తన కార్యాలయంలోనే హఠాత్తుగా మరణించారు. ఆయనకు భార్య, నల్గురు పిల్లలు ఉన్నారు. కళ్లు తిరుగుతున్నట్లు,ఆయన చెప్పగా వైద్యుని పిలిపించేలోగానే ఆయన మరణించారు. గాస్ట్రిక్ వ్యాధివల్ల ఆయన మరణించినట్లు డా॥ చెప్పారు. తర్వాత మృతకళేబరాన్ని విద్యానగరు కాలనీలోనిఆయన గృహానికి పంపించారు.

ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ సంఘము హైదరాబాదు 26 వ తేదీన ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమానికి రవీంద్ర భారతిలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

యుద్ధవిరమణ రేఖ పొడవునా "యథాతథస్థితి" కొనసాగాలట

భారతీయ పత్రికలు ఉద్రిక్త వాతావరణాన్ని కల్పిస్తున్నాయని పాక్ విదేశాంగమంత్రి భుట్టో ఆరోపణ

రావల్పిండి, అక్టో 31
కాశ్మీర్‌లోని యుద్ధవిరమణ శ్రేణి పొడవునా "యథాతథ పరిస్థితి"ని నెలకొల్పాలనీ, యుద్ధవిరమణ శ్రేణికి ఈవల ఇండియా వైపునగల ఒకానొక గ్రామంపై సమర్థవంతమైన పరిపాలనా ఆధిపత్యాన్ని "ఆజాద్ "కాశ్మీర్ ప్రభుత్వం కొనసాగించడానికి అనుమతించాలనీ పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టో ఇండియాను కోరారు.

ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్‌తో నాలుగు గంటల పాటు మంతనాలు జరిపిన పిమ్మట శ్రీభుట్టో పత్రికా విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూపై విధంగా అన్నారు

యుద్ధవిరమణ శ్రేణి అనుల్లంఘనీయముగా ఫిరోజ్ ఖాన్, నూన్ తదితరులు చేసిన ప్రకటనలకు రాసిన విలేఖరులు అడుగగా, శ్రీ నూన్, తదితరులు పేర్కొన్న సందర్భాలలో ఆ ప్రకటనలు చేశారనీ, పరిస్థితి ఇప్పుడు మారినదనీ శ్రీ భుట్టో అన్నారు.

తాత్కాలిక ఏర్పాటు

రానున్న కాలంలో ఈ యుద్ధ విరమణ శ్రేణి చెల్లదని ఆయన అన్నారు యథాతథస్థితి ఒక్కటే తాత్కాలిక ఏర్పాటుఅనీ, ఈ తాత్కాలిక ఏర్పాట్లలో యుద్ధవిరమణ శ్రేణి ఒక అంశమమాత్రమేనని భుట్టోచెప్పారు.

యుద్ధవిరమణ శ్రేణి అమలులోనికి వచ్చినాటినుండి ఇండియా వైపున గల గ్రామంపై పరిపాలనకు సంబంధించి సమర్థవంతమైన ఆధిపత్యం ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వానికి ఉటూ వస్తున్నదనీ, అట్టి యథాతథ స్థితి కొనసాగించడానికి ఇండియా అనుమతించాలనీ భుట్టో అన్నారు.

భద్రతామండలికి నివేదించే సమస్య

యుద్ధవిరమణ శ్రేణి పొడవునా నెలకొన్న ప్రస్తుత పరిస్థితిని భద్రతామండలికి నివేదించేవిషయం పాకిస్తాన్ పరిశీలిస్తుందాఅన్న ప్రశ్నకు మార్పు వస్తున్నమీదట ఆ పరిస్థితివిషయం పాకిస్తాన్ పరిశీలిస్తుందని భుట్టో సమాధానమిచ్చారు. "పరిస్థితి విషమించే కన్న మెరుగుఅవుతుందనే నేను భావిస్తున్నాను" అన్నారాయన.

యుద్ధవిరమణ శ్రేణి పొడవునా యథాతథపరిస్థితిని నెలకొల్పే విషయమై పాకిస్తాన్ చేస్తున్న వాదనలలోని వాస్తవాన్ని ఇండియా అవగాహన చేసుకొని ప్రశంసించగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపర్చారు.

"మాకు సత్సంబంధాలే ఉండినవి. మా సంబంధాలు దిగజారి మెరుగు అయినవి. మరియెందుకు తిరగదోడడం?" అని భుట్టో ప్రశ్నించారు.

సమితి యంత్రాంగం

సమితి యంత్రాంగాన్ని వినియోగించుకొనేవిషయమై ప్రశ్నించగా అది విస్తృతమైన కాశ్మీరు సమస్యకు వర్తించదనీ, సత్వర పరిస్థితికే వర్తిస్తుందని తాను భావిస్తున్నానని ఆయన చెప్పారు.

యుద్ధవిరమణ శ్రేణి పొడవునా పరిస్థితిని పాకిస్తాన్ విషమింపజేసిందన్న ఆరోపణను భుట్టో త్రోసిపుచ్చుతూ, పరిస్థితి దిగజారే విధముగా వాస్తవానికి పాకిస్తాన్ ఎట్టి చర్యకైకొనడానికి ఇష్టపడదని అన్నారు

భుట్టో బుకాయింపు

కాశ్మీర్‌లోని పరిస్థితిపట్ల పాకిస్తానుకు సంతృప్తి లేదనీ, అట్టి యథాతథ పరిస్థితిపట్ల పాకిస్తాన్ సంతృప్తి చెందనీ, ముస్లిమేతరులూ చెందలేదనీ ఆయన అన్నారు.

తుది పరిష్కారం చేసుకోవడానికిగాను ఈ యథాతథ పరిస్థితి కేవలం తాత్కాలిక ఏర్పాటనీ, ఎంత త్వరగా తుది పరిష్కారం కలిగితే, అది పాకిస్తాన్‌కు, ఇండియాకు అంత మంచిదనీ ఈ సందర్భంలో ఏర్పడ్డ పరిస్థితులవల్ల పాకిస్తాన్ తీవ్ర అసంతృప్తిచెందుతున్నదని భుట్టో బుకాయించాడు.

ఇతర దేశాల జోక్యంపై విమర్శ

పరిస్థితిని ఆందోళనకరంగా మార్చనియకుండా పాకిస్తాన్‌కు నచ్చజెప్పవలసినదిగా అమెరికా, బ్రిటన్ దేశాలను ఇండియా కోరినట్లు వెల్వడిన పత్రికా వార్తలను భుట్టో దృష్టికి ఒక విలేఖరి తీసుకరాగా, "ఇతరులు ఏమి చేయగలిగినా, అది విశేషమైనదేమి" కాదనీ, ఇండియా-పాకిస్తాన్ రెండూ ప్రధాన పార్టీలనీ, మూడవ పార్టీ జోక్యం కలిగించుకొంటే పరిస్థితి విషమించవచ్చని భుట్టోఅన్నాడు.అయితే ప్రస్తుతం భారత పాకిస్తాన్ దేశాలకే ముఖ్యంగా సంబంధం ఉందనీ, యథాతథ స్థితిని మార్చడం ఇండియాకు వివేకదాయకంకాదనీ భుట్టోఅన్నారు.

భారత పత్రికలపై దుమారం

భారతదేశ పత్రికలు ఉద్రిక్త వాతావరణం సృష్టించుతున్నాయని శ్రీ భుట్టో నిందించారు. భారత పత్రికలు సౌమ్యంగా బాధ్యతా రహితంగా ఉండాలని భుట్టో హితబోధకు పూనుకున్నారు.

పాక్ పత్రికలకు వత్తాసు

పాకిస్తాన్‌లోని పత్రికల వైఖరిని భుట్టో బలపర్చారు."పాకిస్తాన్ మొత్తం బాధిత దేశమని" పల్కారు.

కాశ్మీరు సమస్యను న్యాయ సమ్మతంగా, గౌరవప్రదంగా పరిష్కరించుకోవాలని కోరడంలో పాకిస్తాన్ ఎట్టి తప్పిదం చేయలేదని ఆయన ఆరోపించాడు. అంతేకాకుండా పాకిస్తాన్ "దురాక్రమణకు, ఇతర దేశాల్లో పొత్తుకు" దిగినదని ఇండియా విమర్శించినట్టు భుట్టో ఆరోపించాడు.

మొగుణ్ణికొట్టి మొగసాలకెక్కినట్టు

"పొత్తు" అన్నది అసహ్యమయిన పదం. ఎవ్వరూదాన్ని ఇష్టపడరు. అన్నారాయన. పొత్తుకు సాత్యము ఎక్కడ ఉన్నది అని భుట్టో ప్రశ్నించాడు.

అలాంటిది ఏదైనా చేయాలనిపాకిస్తాన్ ఇష్టపడితే, గత శీతాకాలములో చైనాతో ఇండియాకు సంఘర్షణ ఏర్పడినప్పుడు పాకిస్తాన్ ఆ అవకాశాన్ని వినియోగించుకొనిఉండేదని, పాకిస్తాన్ అలాచేయకుండా తటస్థంగా ఉండిందనీ ఎందుకంటే అది తనతో పోరాటం కాదనీ, భుట్టో పల్కారు.

న్యాయంకోసం ప్రపంచానికి పాక్ విజ్ఞప్తి?

తాత్కాలిక ఏర్పాట్లకు స్వస్తి చెప్పడానికి పాకిస్తాన్ సిద్ధంగా నున్నదని ప్రశ్నించగా, న్యాయంకోసం పాకిస్తాన్ ప్రపంచానికి విజ్ఞప్తి చేసుకోవలసి ఉన్నదనీ, న్యాయం సిద్ధిస్తుందనీ పాకిస్తాన్‌కు విశ్వాసముందనీ భుట్టో అన్నారు. పాకిస్తాన్ సహనంతో, జాగరూకతతో ఉండవలసినది కాదని శ్రీ నవాబుద్దీన్ అవాన్‌తోసహా పలువురు వక్తలు అన్నారు.

ఎజెండాలో ఈ విషయాన్ని చేర్చకుండా వుండవలసినదనీ, కార్పొరేషన్‌కు తెలియకుండా లైసెన్సు కమిటీ నేరుగా ప్రభుత్వానికి నివేదించడం ద్వారా పొరపాటు చేసిందనీ శ్రీ జయాచార్ (కాంగ్రె) తీవ్రంగా విమర్శించారు.

అడిషనల్ కమిషనర్ శ్రీ ధర్మరాజ్ మాథుర్ చర్చలో జోక్యం కల్గించుకుంటూ, ప్రభుత్వం ఈ జి. ఒ. జారీచేయడానికిగల పరిస్థితులను వివరించారు.

నిజాం దాబాదులోని పాత జైలు గోదాముకు చెందిన ఒక గదిలో ఈ మిల్లు ప్రారంభించడానికి తాను అనుమతి నిరాకరించినమాట వాస్తవమేనని తెలిపారు.

లైసెన్సు కమిటీ ఈ విషయానికి సంబంధించి కొంత సమాచారం అడుగగా, తాను తెలియజేశాననీ, ఆ కమిటీ ఒక తీర్మానంచేసి, కార్పొరేషన్‌కు నివేదించడంలో సమస్యలేదని శ్రీ మాథుర్ పేర్కొన్నారు.

ఈ దశలో చర్చ ఆపివేయాలని శ్రీ రామ్మూర్తినాయుడు [కాంగ్రె] సూచించారు. ఈ జి. ఒ. సమస్యకు సంబంధించి ఏర్పాటయ్యే కార్పొరేషన్ ప్రత్యేక సమావేశంలో సభ్యులు తమఅభిప్రాయాలను తెలియజేయవచ్చని ఆయన అన్నారు. వివిధ కమిటీలకు మార్గదర్శకంగా ఒక తీర్మానం ఆమోదించవలసినదిగా కమిషనర్ సమావేశాన్ని కోరినారు.

లైసెన్సు కమిటీ తీర్మానం పరిగణకు తీసుకోవాలా లేదా అను విషయమై సభ తన అభిప్రాయాన్ని వ్యక్తపర్చాలని డిప్యూటీ మేయరు కోరగా, ఈ విషయమై తాను ఒక తీర్మానం ప్రతిపాదించదల్చుకున్నానని గోస్వామి అన్నారు. ఆ ప్రతిపాదన ఆమోదం పొందని కారణంగా ఆయన నిరసన సూచకంగా వాకౌట్ చేశారు.

సభ్యులకు ప్రయాణ భత్యాల హెచ్చింపు

కార్పొరేషన్ రూపొందించిన నిబంధనల ప్రకారం కార్పొరేటర్లకు ప్రయాణ భత్యాలను ప్రతినెల 200 రూపాయల మేరకు పెంచాలని తాను ప్రభుత్వానికి సిఫారసు చేశానని కమిషనర్ తెలిపారు.

మిరప్పొడి మిల్లు స్థాపన సమస్య:

ప్రభుత్వ జి. ఒ. లపై కార్పొరేటర్ల తీవ్ర విమర్శ

హైదరాబాదు, అక్టో 30
శ్రీ మల్లయ్య అను ఒక వర్తకునికి వ్యాపార సంబంధమైన లైసెన్సు మంజూరు చేయడానికి సంబంధించి మునిసిపల్ పాలనా యంత్రాంగమూ హడావిడిగా జారీచేయబడిన జి.ఒ. పై నిన్న ఇక్కడ జరిగిన హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో పలువురు సభ్యులు తీవ్రంగా విమర్శించారు. డిప్యూటీ మేయర్ శ్రీ కొండలరెడ్డి అధ్యక్షతవహించారు.

లోగడ జారీచేసిన జి. ఒ. మూలాన శ్రీ మల్లయ్య పిటిషన్ త్రోసివేయబడిన మీదట కూడా మున్సిపల్ శాఖ జి. ఒ. లు ఎదుకు జారీచేస్తున్నదో అర్థం కావడంలేదని చర్చను ప్రారంభిస్తూ శ్రీ ఎస్. సత్యనారాయణశాస్త్రి [కాంగ్రె] అన్నారు.

శ్రీ శాస్త్రి వెలిబుచ్చిన అభిప్రాయాలను శ్రీ దేవేంద్రపురి గోస్వామి బలపరుస్తూ, ఈ జి. ఒ. అడిషనల్ కమిషనర్‌కు ఉద్దేశించబడిన దున కార్పొరేషన్ ఈ సమస్యను పరిశీలించవలసిన అగత్యంలేదని అన్నారు.

ఈ కేసుకు సంబంధించిన వివరాలను శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ క్లుప్తంగా తెలుపుతూ, పాతజైలువద్ద మిరప్పొడి యల మిల్లు స్థాపించడానికి శ్రీ మల్లయ్య పెట్టుకున్న దరఖాస్తును నిజాం దాబాదు కార్పొరేషన్, ఆ పైన కొద్దికాలం గడిచాకఅప్పీలును పురస్కరించుకుని ప్రభుత్వము తోసిపుచ్చాయని పేర్కొన్నారు. ఆయన ఈ విషయమై తిరిగి ప్రయత్నించగా, దాదాపు పదేళ్ళు గడిచిన తర్వాత ప్రభుత్వం తిరిగి అక్కడ మిల్లు ప్రారంభించడానికి అనుమతిస్తూ జి. ఒ. జారీ చేయడానికి ప్రస్తుతం ఆలోచిస్తున్నదని అయితే అడిషనల్ కమిషనర్ తీరికి సంబంధించి తగు ఆంక్షలు విధించిన మీదటనే జి. ఒ. రూపకల్పన జరుగనున్నట్టు శ్రీ దుసాజ్ పేర్కొన్నారు.

కార్పొరేషన్ ఎదుటకు ఈ సమస్యను లైసెన్సు కమిటీ తీసుకరావలసి ఉండవలసినది కాదని శ్రీ నవాబుద్దీన్ అవాన్‌తోసహా పలువురు వక్తలు అన్నారు.

నవంబరు 3 వ వారంలో తొలి రాకెట్ ప్రయోగం

త్రివేండ్రం వద్ద తుంబా రాకెట్ స్థావరములో ఏర్పాట్లన్నీ జరుగుతున్న పరిస్థితి

త్రివేండ్రం, అక్టోబరు 30
అంతరిక్ష పరిశీలనకు ఉద్దేశించే తొలి భారతీయ రాకెట్ ప్రయోగం నవంబరు 15–20 తేదీల్లోగా ఇక్కడికి సమీపాన గల తుంబా రాకెట్ స్థావరం నుండి జరుగుతుందని భారత జాతీయ అంతరిక్ష పరిశోధనా వ్యవహారాల అధ్యక్షుడు డా॥ విక్రం శారాభాయి ప్రకటించారు.

గత రాత్రి ఆయన విలేఖరులతో మాట్లాడుతూ తుంబా వద్ద రాకెట్ ప్రయోగం కొరకు ఏర్పాట్లన్నీ జరిగాయనీ అమెరికా నుండి ఢిల్లీ చేరిన రాకెటు త్వరలోనే విమానంలో త్రివేండ్రానికి పంపబడుతుందనీ వెల్లడించారు.

డా॥ శారాభాయి నిన్న తుంబా రాకెటు స్థావరాన్ని సందర్శించి వచ్చారు కూడా.

భారత ప్రభుత్వ అనుశక్తి శాఖకు అమెరికా జాతీయ అంతరిక్ష ప్రయోగ వ్యవహారాల సంస్థకూ మధ్యకుదిరిన ఒప్పందాన్ని అనుసరించి తుంబా వద్ద రాకెటు ప్రయోగ స్థావరం పని ప్రారంభించబడింది, ఈ తుంబా కేంద్రము నిర్వహణలో ఫ్రెంచి అంతరిక్ష పరిశోధనా సంస్థ కూడా సహాయం చేస్తుంది.

నవంబరులో జరిగే ప్రయోగాల సందర్భంగా తుంబా కేంద్రానికి కొందరు అమెరికా శాస్త్రజ్ఞులు, నల్గురు ఫ్రెంచి శాస్త్రజ్ఞులు కూడా హాజరవుతారట.

నగరంలో నేడు

చందూలాల్ బారాదరీ వద్ద పారిశ్రామిక శేత్రానికి సాయంత్రం 5 గంటలకు ముఖ్యమంత్రి సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు. పరిశ్రమల మంత్రి డా॥ లక్ష్మీనరసయ్య అధ్యక్షత వహిస్తారు.

మున్సిపల్ అధ్యక్షులు కమీషనర్ల సమావేశము

నవంబరు 10 న జూబ్లీహాల్లో

హైదరాబాదు, అక్టో 30
రాష్ట్రంలోని మున్సిపల్ అధ్యక్షులు, కమీషనర్లు, హెల్తుఆఫీసర్లు మున్సిపల్ ఇంజనీర్లు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ల సమావేశం నవంబరు 10వ జూబ్లిహాల్లోజరుగుతుంది.ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోపన్యాసమిస్తారు. మున్సిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటివెంకట్రామయ్య అధ్యక్షత వహిస్తారు. ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి కూడా ప్రసంగిస్తారు.

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ అధ్యక్షుల మండలి సర్వసభ్య సమావేశం నవంబరు 10వ తేదీన సాయంత్రం 3 గంటలకు పబ్లికుగార్డెన్స్‌లోని జూబ్లీహాలులోనే జరుగుతుంది.

వచ్చేనెల నిర్మాణాత్మక కార్యకర్తల సదస్సు

రాష్ట్రస్థాయిలో ఏర్పాటుకు నిర్ణయం

హైదరాబాదు, అక్టో 30
డా॥ జి. ఎస్. మేల్కోటే నివాసగృహంలో శ్రీ ప్రభాకర్జీ అధ్యక్షతన ప్రముఖ నిర్మాణాత్మక కార్యకర్తల సమావేశం ఇటీవల జరిగినది. ఆంధ్రప్రదేశ్ ఖాదీబోర్డు అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి, శ్రీ ఓంప్రకాశ్, జానకీప్రసాద్ తదితరులు ఇందులో పాల్గొన్నారు.

వచ్చేనెల రాష్ట్రస్థాయిలో నిర్మాణాత్మక కార్యకర్తల సదస్సు ఏర్పాటు చేయాలని తీర్మానించబడినది. ఈ సదస్సుకు కన్వీనరుగా డా॥ మేల్కోటే ఎన్నికయ్యారు.

మచిలీపట్నం పోర్టు ఆఫీసరు సస్పెన్షన్

(గోలకొండపత్రిక విలేఖరి)
బందరు అక్టో 30
మచిలీపట్నం పోర్టు ఆఫీసరు కెప్టెన్ ఎ. ఎస్. జి. డ్రీస్‌ను అవినీతి ఆరోపణపై రాష్ట్రప్రభుత్వం సస్పెండ్ చేసినట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది.

స్టేట్ పోర్టుఆఫీసరు శ్రీ యెట్టి కాకినాడనుంచి యిక్కడకువచ్చిస్వయముగా సస్పెన్షన్ ఉత్తర్వును జారీచేసి చార్జి తీసుకున్నట్టుగూడా తెలుస్తున్నది.

అవినీతి నిరోధకశాఖ డైరెక్టరు శ్రీ విజయరంగం ఆదేశానుసారం డిప్యూటీ డైరెక్టరు శ్రీ జి. వేణుగోపాలనాయుడు కెప్టెన్‌పైవచ్చిన ఆరోపణలను పరిశీలించారు.

బోటు యజమానులు బోటు కంట్రాక్టర్లు లాంచిడ్రైవర్లు డ్రెడ్జర్ మెకానికులు పిప్పింగ్ ఏజంట్లు బందరు బోట్ ప్రముఖులు కలసి కెప్టెన్ డ్రీస్ లంచాలను తీసుకుంటున్నట్లు ఆరోపిస్తూ పిటిషన్ దాఖలుచేశారట.

లాల్ బజార్ వద్ద గస్తీ బృందం కాల్పులు

ఒక పాకిస్తానీయుని మృతి

కలకత్తా, అక్టోబరు 30
ఇండియా-పాకిస్తాన్ సరిహద్దులలో భారత భూభాగంలోని నడియా జిల్లాలో తహెటా పోలీసు స్టేషన్ అధీనంలోని లాల్ బజార్ సమీపాన సరిహద్దు గస్తీదళం అక్టోబరు 28న కాల్పులు జరుపగా ఒకపాకిస్తానీయుడు చనిపోయాడు.

భారత భూభాగంలోపండి సిద్ధంగా ఉన్న చేలనుండి ధాన్యం దొంగలించుకుపోవాలన్న ఉద్దేశంతో భారత ప్రాంతంలోకి జొరబడిన 30 మంది సాయుధ పాకిస్తానీల్లో ఆ చనిపోయిన వ్యక్తి ఒకరు. కాల్పులు జరుగుతుంటే మిగిలిన వారంతా పారిపోయారు.

జాతీ సూబా డిమాండు

రాష్ట్రపతి, ప్రధానులతో ఫతేసింగ్ భేటి

న్యూఢిల్లీ, అక్టో 29

రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ ప్రధాని నెహ్రూలతో అకాలీ నాయకుడు సంత్‌ఫతేసింగ్ నేడు వేరు వేరుగా కలిశారు. తాము రాష్ట్రపతికి పంజాబీసూబా నిర్మాణ ఆవశ్యకతను వివరించామని సంతఫతేసింగ్ పత్రికా ప్రతినిధులకు సూచించారు.

ప్రధాని నెహ్రూను కలసినప్పుడు దేశంలోని అన్ని గురుద్వారాలకు వర్తించేవిధంగా గురుద్వారా చట్టాన్ని సవరించమని తాము కోరినటులగూడా వీరు వివరించారు.

వరద బాధితులకు రు. 10 వేలు

కాకినాడ మున్సిపల్ కౌన్సిల్ మంజూరీ

కాకినాడ, అక్టో 30

వరద బాధితుల సహాయార్థం కాకినాడ మున్సిపల్ కౌన్సిల్ రు. 10 వేలు మంజూరు చేసింది.

జిల్లా కలెక్టరు రామ్‌కెవేపా 112 గ్రామాలకు వరద దెబ్బ తగిలిందని 12 వందల ఇండ్లకు నష్టం వాటిల్లింది. 74 చిన్న నీటి వనరులకు గండ్లు పడినవి. 45 మేకలు కొట్టుకోపోయినవి. గొల్లప్రోలులో లక్ష రూపాయల విలువచేసే మిర్చి పంట నష్టమైనది.

కోతి కన్ను అమర్చబడిన అతివ

లండన్, అక్టో 30

శాస్త్రవిజ్ఞానం పతాకస్థాయి అందుకున్న మరో అపూర్వ సంఘటన ఇక్కడ జరిగినది.

ఒక కోతి కన్నును విజయవంతంగా మనిషికి అమర్చి బాంకాక్‌లోని నిరిరాజ్ అను ప్రతి చరిత్రనే సృష్టించినది.

శ్రీమతి జుసీయా పదేళ్లుగా అంధత్వంతో బాధపడుతున్నది. ఒక కోతి కన్ను అమర్చడము వల్ల ఆమె ఇప్పుడు అందరిలాగా స్పష్టంగా చూడగలుగుతున్నది.

డాక్టర్ స్వాదసీ ఈ శస్త్రచికిత్స చేశారు.

కోతి రక్తం మనిషి రక్తముతో కలిసినది. కోతి కన్నులు ఆమె నైజుకు సరిపోయినవి.

అల్జీరియాకు 50 మిలియన్ డాలర్ల చైనా ఋణం

అల్జీర్స్, అక్టో 30

అల్జీరియా ప్రజా చైనా గతరాత్రి ఆర్థిక సాంకేతిక సహకారానికయి ఒక ఒప్పందాన్ని చేసుకొన్నాయి. ఈ ఒప్పందాన్ని అనుసరించి చైనా 50 మిలియన్ డాలర్ల ఋణాన్ని అల్జీరియాకు ఇవ్వనున్నది.

రసాయనిక ఎరువుల పరిశ్రమ అభివృద్ధి కృషి

బొంబాయిలో సమావేశం ఏర్పాటు

న్యూఢిల్లీ, అక్టో 30

ఆసియా, దూరప్రాచ్య దేశాలలో రసాయనిక ఎరువుల పరిశ్రమను అభివృద్ధిచేసే విషయాన్ని చర్చించడానికి ఆసియా, దూరప్రాచ్య ఆర్థిక సంఘం భారత ప్రభుత్వ ఆహ్వానంపై నవంబరు 18 నుంచీ డిసెంబరు 2 వ తేదీ వరకూ బొంబాయిలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నది. కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఆ సమావేశాన్ని ప్రారంభిస్తారు ఆసియా దూరప్రాచ్య దేశాలలో యీ సంఘం రసాయనిక పరిశ్రమలను గురించి నిర్వహించిన సమావేశాలు, గోష్ఠులలో యిది మూడవది.

ఆ దేశాలలో రసాయనిక పరిశ్రమ సాధించిన ప్రగతిని సమీక్షించి, రసాయనిక ఎరువుల వర్తమాన, భవిష్యత్ అవసరాలను మదింపుచేసి, ఉత్పత్తి సామర్థ్యాన్ని,ముడిసరుకుల సేకరణను, ఉత్పత్తి విధానాలనూ, మెరుగు పరిచి, ఆ పరిశ్రమను శీఘ్రంగా అభివృద్ధి చేయడానికి తీసుకోవల్సిన చర్యలను ఆ సమావేశం పరిశీలిస్తుంది. సభ్యత్వమున్న దేశాల ప్రతినిధులేగాక ఆ ప్రాంతం వెలుపలి దేశాల ప్రతినిధులు కూడా ఈ సమావేశంలో పాల్గొంటారు.

దేశంలోని ముఖ్య రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీలను ప్రతినిధులకు చూపడానికి భారత ప్రభుత్వం విమాన ప్రయాణపు ఏర్పాట్లు చేస్తున్నది, ఈ సందర్భంలో వారు నంగల్, ఆర్వే ఫ్యాక్టరీలను కూడా దర్శిస్తారు.

అలంపూర్ అసెంబ్లీ ఎన్నిక చెల్లనేరదని ట్రిబ్యూనల్ తీర్పు

సికింద్రాబాద్, అక్టో 30

రాజోలి మరియు పరిసర గ్రామాలకు చెందిన వోటర్లను తన వైపు ఆకర్షించుకోవడానికిగాను రాజోలీగ్రామములో ఉచితంగా "సత్యహరిశ్చంద్ర" నాటకాన్ని వేయించినందుకూగాను మహబూబ్‌నగర్ జిల్లాలోని అలంపూర్ నియోజకవర్గం నుండి శాసన సభకు ఎన్నికైనట్టు ప్రకటింపబడిన శ్రీ డి. మురళీధర్ రెడ్డి ఎన్నిక చెల్లనేరదని కోర్టు తీర్పు ఇచ్చినది.

ఈ నియోజకవర్గం నుండి పోటీచేసి ఓడిపోయిన శ్రీ పుల్లారెడ్డి పెట్టుకున్న పిటిషన్‌పై కోర్టు అక్టోబరు 19 న తీర్పు ఇచ్చినది.

సికింద్రాబాద్ నగర సివిల్ కోర్టు ప్రధాన జడ్జీ శ్రీ ఓబుల్ రెడ్డి ఎన్నికల ట్రిబ్యూన్‌గా వ్యవహరించారు.

ప్రజా ప్రాతినిధ్యం చట్టం 123(1) (ప) సెక్షన్ క్రింద ప్రజల ఆకర్షించడానికి ఉచితంగా నాటకాలు వేయించడం అవినీతి విధానముగా పరిగణింపబడుతుందని జడ్జీ తీర్పుచెప్పారు.

ఆ తమ తీర్పులో ఇలా తెలియజేశారు:

"ప్రజా ప్రాతినిధ్యం చట్టం సెక్షన్ 100 (1) (బి) సెక్షన్ క్రింద మొదటి ప్రతివాది డి మురళీధర్ రెడ్డి ఎన్నిక చెల్లనేరదనే కారణంగా నేను కొట్టివేస్తున్నాను. ఈ చట్టం 101 (బి) సెక్షన్ క్రింద పిటిషనర్ ఎన్నికైనట్టు ప్రకటింపబడడానికి అర్హుడు కాడు. పిటిషన్ ఖర్చులకుగాను మొదటి ప్రతివాది డి. మురళీధర రెడ్డి పిటిషన్ దారుకు వెయ్యిరూపాయలు ఇస్తాడు.

ప్రజా ప్రాతినిధ్యం చట్టం సెక్షన్ 99 క్రింద మొదటి ప్రతివాది అవినీతికి పాల్పడ్డట్టుగా నేను పేర్కొంటున్నాను. ఈ నాటకంతో సంబంధం కలిగినట్టి వెంకప్ప, నాగేంద్రప్ప, చంద్రశేఖర్ రెడ్డి ట్రిబ్యూనల్ ఎదుట హాజరై, ప్రజాప్రాతినిధ్యం చట్టం సెక్షన్ 99 (2) క్రింద వారిని ఎదుకు పేర్కొనబడరాదో సంజాయిషీ చెప్పుకోవాలని జడ్జీ తమ తీర్పులో పేర్కొన్నారు.

మాస్కో బోర్డింగ్ స్కూలులో భారతీయ సాహితీ వేత్తలు

మాస్కో, అక్టో 30

దక్షిణ భారత సాహిత్య అకాడమీ కార్యదర్శి డా॥ కె.ఎమ్. జార్జి, డా॥ వి.వి. గోఖలే, ఎస్.ఎ. మాలిక్ -యూ ముగ్గురు భారతీయ సాహితీ వేత్తలూ ఇటీవల ఒక మాస్కో బోర్డింగ్ పాఠశాలను సందర్శించారు.

స్కూలు పిల్లలు అతిథులను హిందీలో పలకరించారు. ఈ స్కూలులో భారతీయ బాలలతోసహా 270 మంది పిల్లలు హిందీ ఉర్దూ భాషలు నేర్చుకుంటున్నారు.

స్కూలు పిల్లలు భారతీయనృత్యాలు, స్పానిష్ క్యూబన్ ఇటాలియన్ జానపద నృత్యాలుచేసి చూపించారు సోవియట్ దేశంలో బాలలకు ప్రపంచ ప్రజల సంస్కృతిని ప్రేమించడం గౌరవించడము నేర్పుతున్నారనేదానికిది సాక్ష్యమని డాక్టరు జార్జి అన్నారు.

బ్రిటిష్ ఫార్మస్యూటికల్ సంస్థ క్రూక్స్ లేబరేటరీస్ (లండన్) వారు భారతదేశంలో 50 ఏళ్లుగా మందులు సరఫరాచేస్తూ 1929 నుండి బొంబాయిలో ఒక శాఖను నిర్వహిస్తూ పదేళ్ళనుండి స్థానికంగా కూడా మందులు తయారు చేస్తున్నారు.

ప్రాణినుంచి ప్రాణికి హృదయకోశంమార్పిడి

అమెరికాలో ప్రయోగాల సాఫల్యం

లాస్‌ఏంజలిస్, అక్టో 30

అమెరికన్ శస్త్రవైద్య లోకం ఒకవ్యక్తి గుండెకు కృత్రిమ ఉచ్ఛ్వాస నిశ్వాస సాధనాన్ని ఏర్పాటు చేసి ఆతనిని నాల్గురోజులు బ్రతికించ గలిగినట్టు వెల్లడించారు.

మరికొందరు వైద్యులు తాము లేబరేటరీలో జంతువులకు కృత్రిమ హృదయకోశాన్ని అతికించి వారిని 27 గంటలవరకు బ్రతికించ గలిగినట్లు తెలిపారు.

లాస్‌ఏంజలిస్‌లో ప్రస్తుతం జరుగుతున్న గుండెవైద్యుల సమావేశంలో వీరు తమ తమ అనుభవాలను వివరించారు.

మనిషి విషయంలో, అతని గుండెలోని ఎడమ రక్తకోశానికి బదులు ప్లాస్టికు నాళాలు పెట్టారు. వీటిని ఒకదానిలో మరొకటి పెట్టి కొసలకు గోళాకారపు వాల్వులు అమర్చి పెట్టారు. ఈ నాళికలను శరీరానికి వెలుపల ఒకచిన్న కంప్రెసర్ సాధనానికి కలిపారు. ఇది ఈ నాళికలను ఒక క్రమపద్ధతిలో "కొట్టుకొనే"లాగా చేస్తుంది. కాగా మిగతా గుండె ఊపిరితిత్తులకు రక్తాన్ని పంపుతుంది. నిజమైన కృత్రిమ హృదయకోశం సహజ హృదయకోశం చేసేపనులన్నీ చేస్తుంది. దానికి నాల్గు గదులూ ఉంటవి. దానికి పనిచేయటానికి కావలసిన విద్యుత్తు దానిలోనే జనింపచేసే యేర్పాటు ఉంటుంది.

జేలర్ విశ్వవిద్యాలయం (హూస్టన్)లో శస్త్రశాస్త్ర అధ్యాపకులు డాక్టరు మైకేల్ జడ్. డిబేకి 42 ఏండ్ల వ్యక్తి ఒకరికి పరిస్థితి బాగా విషమించిన సందర్భంలో ఈ కృత్రిమ గుండెను ఏర్పాటు చేశారు.

డాక్టరు డిబేకీ మొదట కుక్కల మీద చాల ప్రయోగాలు చేసిన అనంతరం మనిషికి ఈ ప్రయత్నం చేశారు. ఆ కుక్కలు 24 గంటలకు పైగా కృత్రిమ గుండెతో జీవించ గలిగినవి,

క్లీవ్‌లెండ్ (ఓహైయో) ఆస్పత్రి వైద్యశాస్త్రజ్ఞుల బృందం ఒకటి 22 కుక్కలకు ఈ కృత్రిమ గుండెలతో ప్రయోగాలు చేసింది. కుక్కల గుండెలను పూర్తిగా తీసివేసి యీ కృత్రిమ గుండెలను పెట్టారు. కొన్ని కుక్కలలో ఈ గుండె 27 గంటల దాకా రక్త ప్రసారాన్ని మామూలుగా సాగించింది. చిన్నచిన్న రక్తపు గడ్డలు ఏర్పడి ఆ కుక్కలు మరణించినవి. అలా నేగాని ఈ పరికరం పని చేయక కాదు. ఒకరకమయిన ఎలెక్ట్రానికు కంట్రోలు పద్ధతిన రక్తాన్ని ప్రసరింపచేసే ఏర్పాటు ఇందులో ఉంది.

పాలో ఆల్టోలోని శాన్ టు ఫర్డు యూనివర్సిటీ వైద్యుల బృందం ఒకటి కొన్ని కుక్కలకు గుండెమతీసి వెంటనే మళ్ళీ అతుకగా అవి రెండేళ్ళ వరకు జీవించ గలిగినవి.

ఈ రకం గుండెను ఒకప్రాణినుంచి తీయటం సాధ్యంఅయినప్పుడు ముందు ముందు గుండె బ్యాంకులను, [కన్ను బ్యాంకులలాగా] యేర్పాటు చేయవచ్చును. ఐతే ఒక ప్రాణిలో ప్రధానఅవయవం ఒకటితీసి మరొక ప్రాణికి పెట్టినప్పుడు అది కలిసిపోవటం కష్టం అవుతుంది. ఈ నిరాకరణను తగ్గించటానికి ఏవయినా మందులు పనిచేయగలవేమో చూడడానికి విస్తారంగా పరిశోధనలు సాగిస్తున్నారు.



హైదరాబాద్-ఎ

శుక్రవారం నవంబరు 1

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: వివిధ వాగ్గేయకారుల కీర్తనలు 6-55 సూక్తిముక్తావళి, ఖురాన్-ఇ-షరీఫ్ 7-00 తె-వా 7-15 గాంధీమార్గము (విజయవాడ నుండి రిలే) 7-30 కె. పి. అరుణాచలం: నాదస్వరం 7-45 వసుమతి దంతాలే: ఖయాల్ 8-00 అం-వా, 8-15 దేశభక్తి గీతాలు 8-30 పాకాల సావిత్రిదేవి 9-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి,

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు [విజయవాడనుండి రిలే] 12-10 మాధ్యమిక పాఠశాలలకు ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమం, (విజయవాడనుండి రిలే) 1-00 వనితావాణి [విజయవాడనుండి రిలే], 1-40హిం-వా, 1-50 తె-వా, 2-10 ఉ-వా, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 మరాటీ శ్రోతలకు 7-00 తె-వా 7-15 గాంధీపథ్ (హిందీ), 7-45 కర్ణాటక సంగీత కచేరి (మద్రాసునుండి రిలే), 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 కనువిప్పు నాటిక రచన: డి మహీధర్ 9-45 షేక్ దావూద్: తబ్లా, 10-00 వసుమతి దంతాలే: ఖయాల్ 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైద్రాబాద్-బి

కడప

252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

(హైదరాబాదు మాతమే)

42. 02 మీ (7140 కిలోసై)

మ॥ 12-10 ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి 2-00 వాతావరణ సూచన, వాద్య వైవిధ్యము 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 జయభేరి రూపకం మద్రాస్ నుండి రిలే), 9-15 భారత్ చైనా భూతం, 9-25 విరామ సంగీతము, 9-45 పాకాల సావిత్రీదేవి 10.35 వాతావరణ సూచన ప్రసార సమాప్తి. జనగణమన.

విజయవాడ

(357.1 మీ 840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 అం-వా 6-45 భక్తిరంజని: (హైదరాబాదు నుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 గాంధీమార్గము 7-30 జి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం 8-00 అం-వా, 8-15 దేశభక్తి గేయాలు, (హైదరాబాదునుండి రిలే).

సంగీత విద్వాంసులు శ్రీ కె. ఆర్. సుబ్రహ్మణ్యం.

శ్రీశరన్నవరాత్ర ఉత్సవములు

సికింద్రాబాద్, అక్టో 30

సికింద్రాబాదులోని హైదర్‌బస్తి శ్రీరామాలయములో నవరాత్రోత్సవములు మహావైభవముగా జరిగినవి. ప్రతిరోజు ఉదయము, సాయంత్రము పూజాది కార్యక్రమములు 25, 23 తేదీల్లో శాస్త్రీయ సంగీత కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

శ్రీమతి సుసర్ల ఖానుమతీదేవి 25వ తేదీన సంగీత కచేరిజరిపారు.

శ్రీ కె.ఆర్. సుబ్రహ్మణ్యం శిష్యురాండ్రగు ఎస్.ఆర్. లక్ష్మిదేవి, ఎస్. ఆర్. లక్ష్మికూడా తమ గానము వినిపించారు. 26వ తేదీ నాడు శ్రీనూకల చినసత్యనారాయణ శిష్యురాలు కుమారి జొన్నలగడ్డ శారద పాట కచేరి జరిపింది. ఆ తరువాత శ్రీ కె. ఆర్. సుబ్రహ్మణ్యం గానసభ జర్గింది. ముఖ్యముగా శ్రీ సుబ్రహ్మణ్యం ప్రతి కృతియందు భావమును చక్కగా విశదీకరించుతూ 3 గంటలసేపు పాడారు.

ఈ సంగీత కార్యక్రమాలకు ప్రక్కవాద్యములు శ్రీ పి. కుప్పుస్వామి (వయొలిన్), శ్రీ ఎన్. వి. శర్మ [మృదంగము] శ్రీ ఎస్.వి. సత్యనారాయణ (ఘటము) సమకూర్చారు.

విజయదశమి వైశ్య సమ్మేళనం

సికింద్రాబాద్, అక్టో 30

విజయదశమి పర్వదిన సందర్భముగా 28 వ తేదీ సోమవారం నాడు సికింద్రాబాదు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యమున శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయ భవనములో శ్రీ మెల్లు రాజయ్య అధ్యక్షతన వైశ్య సమ్మేళనము జరిగింది.

రవాణా కార్మిక శాఖామంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి శాసన సభ్యులు శ్రీ కొత్తూరి నీతయ్య మొదలైన ప్రముఖులు విచ్చేశారు.

శ్రీ బెజుగం గురుమూర్తి జాతీయ గీతం పాడారు. శ్రీ ఉప్పల చంద్రశేఖర్ గుప్త, శ్రీ లింగరాజు గేయములను వినిపించారు.

ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభాధ్యక్షులు శ్రీ శిర్రాం సత్యనారాయణగుప్త, శ్రీ అనంతులరంగపాండు, శ్రీ జూలూరి వీరేశలింగం, శ్రీ బెల్లె కుమారస్వామి, శ్రీ బైజుగం కృష్ణ, విజయ దశమి ప్రాముఖ్యము నేటి పరిస్థితులు, మన కర్తవ్యమును గూర్చి ఉపన్యసించారు.

శ్రీ ఆమెటి రాజయ్యగారు అభివందనములు తెలిపారు.

సిరియాలో భారతదేశపు క్రొత్త రాయబారి

న్యూఢిల్లీ, అక్టో 30

ప్రస్తుతం జెనీవాలో భారతదేశపు కాన్సల్ జనరల్‌గా పనిచేస్తున్న శ్రీ అమ్రిక్‌సింగ్ మెహతాను, సిరియాలో భారతదేశపు రాయబారిగా నియమించినట్లు విదేశాంగ మంత్రిత్వశాఖ 28న ఒక పత్రికా ప్రకటన జారీ చేసింది. రానున్న సంవత్సరం ఆరంభములో వీరు పదవీ స్వీకారం చేస్తారని తలుస్తున్నారు.

9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానం, 11-40 మాధ్యమిక పాఠశాలలకు 12-10 భారతదేశం-చైనా భూతం, 12-20 వాద్య సంగీతం 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 వనితావాణి స్త్రీల కార్యక్రమం, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థుల కార్యక్రమము గ్రామీణ రేడియోగోష్ఠి, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం కాప్టెన్ రావుతో సంభాషణ, 7-30 జయభేరి రూపకం [మద్రాసు నుండి రిలే], 7-45 సంగీత కచేరీ (మద్రాసునుండి రిలే), 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 భారత్-చైనాభూతం. 9-30 కనువిప్పు నాటిక (హైదరాబాదు నుండి రిలే). 9-45 జి ఎస్. బాలసుబ్రహ్మణ్యం. 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన ప్రసారసమాప్తి, జనగణమన.

చార్మినార్ ప్రాంతంలో గుండాగిరీ

నిరోధానికి ప్రత్యేక పోలీసు దళం ఏర్పాటు

హైదరాబాద్, అక్టో 30

చార్మినార్ డివిజన్ అధీనంలో ఆ ప్రాంతమందలి గుండాలను కనిపెట్టి ఉండి వారి అపకార చర్యల్ని నిరోధించే నిమిత్తం అనుభవజ్ఞుడైనపోలీసు ఇన్‌స్పెక్టర్ అజమాయిషీ క్రింద ఒక ప్రత్యేక దళం ఏర్పాటు చేయబడింది.

చార్మినార్ ప్రాంతంలో గుండాగిరీ అధికమై కొట్లాటలు, హత్యాప్రయత్నాలు మితిమీరిపోతున్న సంఘటనలవల్ల ఈ దళం ఏర్పాటు జరిగింది.

31 వ..... వారం.. ....!
రీగల్
2, 6, మరియు 9-45
లలితా శివజ్యోతి ఫిల్మ్స్ వారి:
లవకుశ
—భక్తిరసా విడుదల.

నేడే చూడండి:
డబుల్ ఆక్షన్ పిక్చర్సు
పునర్జన్మ
నిర్మాత: యస్.సుబ్బారావు దర్శకుడు: కృష్ణగారెడ్డి
దీపక్ - హైదరాబాద్
ప్రతిరోజు 3 ఆటలు:
2-30, 6-00, 9-30.

నేటి రాత్రి
ఫిల్మ్స్ అండ్ టెలివిషన్ (62)
ఉస్తాదోంకే ఉస్తాద్
(ఆట ముగింపును బయలుపరచకండి)

తా॥ అశోక్ కుమార్, ప్రదీప్ కుమార్, షకీల, జానీవాకర్, హెలెన్, అన్వర్, షకీలాబాను, షేక్ ముక్తార్.
దర్శకత్వం: బ్రిజ్. సంగీతం: రవి.
ప్యాలెస్ హైద్రాబాద్ అలంకార్ సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30
మరియు సింధ్-లాహూర్
-మ్యూజికల్ ఫిల్మ్స్ విడుదల.

రవీంద్రభారతి
ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవాలు
1-11-1963 సాయంత్రం 6-30 గంటలకు శుక్రవారం
భరతనాట్యం
కుమారి యల్. విజయలక్ష్మి (ప్రఖ్యాత సినిమా నర్తకి)
2-11-1963 రాత్రి 8-30 గంటలకు శనివారం
సితార్ వాద్యసంగీతం
శ్రీ అబ్దుల్ హలీం జాఫర్ ఖాన్ సితార్
శ్రీ షేక్ దావూద్ తబ్లా
3-11-1963 సాయంత్రం 6-30 గంటలకు ఆదివారం
నాటకం
ఆంధ్ర నాటక కళాపరిషదుత్సవాలలో ఉత్తమ రచనకు బహుమతి పొందిన ఆంధ్రా ఆర్టిస్టు వారి
నాలుగిళ్ళ చావిడి
రవీంద్ర భారతి మాస కార్యక్రమ సభ్యులకు ప్రవేశం ఉచితము. ఇతరులకు ప్రతికార్యక్రమమునకు రవీంద్రభారతిలో టిక్కెట్లు అమ్మబడును.
రేట్లు రూ. 5/- 3/- మరియు 2/-
—రవీంద్రభారతి పాలక వర్గము.

8 వ సంయుక్త వారం
గోకుల్ ప్రొడక్షన్స్:
శ్రీ తిరుపతమ్మ కథ
రాహత్ - హైద్రాబాద్
ఆటలు: 6-00, 9-30.
మరియు తీరందాజ్ (కరీంనగర్) జి.ఆర్.టాకీస్ (హన్మకొండ) ప్రభాత్ (నిజామాబాద్)
తదుపరి మార్పు: వెంకటలక్ష్మి - ఖమ్మంమెట్టు
—పూర్ణా పిక్చర్స్ విడుదల.

అంజలి = సికింద్రాబాద్
బసంత్ = హైదరాబాద్



రాజ్యంపిక్చర్స్...
నర్తనశాల
మహాభారతంలోని విరాటపర్వం
ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-15, 9-30.

సి. రామన్ & కం.
35 ఫ్రెంచిరోడ్, బొంబాయి-7
ఫోన్: 71431-32 గ్రామ్స్: "ఇంజెంట్‌మన్"
మైసూరు రాష్ట్రంలోని రాయ్‌చూర్, బీదర్ మరియు గుల్బర్గా, మరియు మహారాష్ట్ర రాష్ట్రంలోని ఔరంగాబాద్, నాందేడ్, పర్భణి, బీదర్ జిల్లాలతోసహా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి
మెసర్స్: హార్డీ స్పైసర్ లిమిటెడ్ (యు.కె)
గ్రేట్ బ్రిటన్ సహాయంతో తయారు చేయబడు
మెసర్స్: ఎక్స్-సెల్-ఒ
ఇండియా లిమిటెడ్ వారి ఉత్పత్తులు
మరియు
ఇతర సి.ఆర్.సి. క్వాలిటీ ప్రొడక్ట్సుకు
మెసర్స్: ఆవోఫిన్ లిమిటెడ్
8573, రాష్ట్రపతిరోడ్, పి. బి. నెం. 150
సికింద్రాబాద్-3 (ఆం. ప్ర)
(ఫోన్: 73892) (గ్రామ్స్: ఆటోఫిన్)
వారిని
డిస్ట్రిబ్యూటర్లుగా
నియమించినామని తెలుపుటకు సంతసించుచున్నాము.
సి. ఆర్. కంపెని

పేరెన్నిక గాంచిన
సాలార్‌జంగ్ మ్యూజియం దర్శించండి:
(ఒకే వ్యక్తి సేకరించిన అమూల్య శిల్పములు)
సాలార్‌జంగ్ మ్యూజియం
సప్తాహం
1-11-63 నుండి 7-11-63 మధ్యన
తగ్గింపు రేట్లు:
ప్రవేశపు రేట్లు:
వయోజనులకు .... 75 న. పై.
విద్యార్థులకు, 12 సం॥ లోపు పిల్లలకు యూనిఫారం అండ్ ఆర్గనైజ్డ్, కిసాన్ పార్టీలలో సర్వీసుచేయు వారలకు. } 37 న. పై
ప్రతిరోజు ఉ॥ 10-30 నుండి సా॥ 5-30 వరకు
1-11-63 శుక్రవారం "స్త్రీల రోజు"

లేఖాపత్రి

పాలెంలో బస్ షెడ్ ఆవశ్యకత

ఆర్యా!

నాగర్ కర్నూలు తాలూకా యండలి గ్రామమైన పాలెం నేడన్నిరంగాలలోను ముచివృద్ధిని గాంచుచున్నదని పత్రికా పాఠకులకు మరి వేరే చెప్పనక్కరలేదు. విద్యకై ఉన్నత పాఠశాల, కళాశాల, ముక్తికి మోక్షేశ్వరాలయము, రోగులకు వైద్యశాల, వ్యాపారస్థులకు విపణివీధియు, యున్నవి. కాని ప్రయాణీకులకు కూర్చునుటకై ఒక బస్సుస్టాండు లేదు. ముఖ్యంగా వర్షాకాలములో ప్రయాణీకులు కడగండ్లపాలు కావలసివస్తున్నది. యిందు విషయమై ఎన్నిసారులు ప్రభుత్వమునకై దీనిని గూర్చి వివేదించినను ఎట్టి చర్యయు గైకొనలేదు.

ఇప్పుడయినను ప్రభుత్వం శ్రద్ధతో యీ ప్రాంతమందు బస్ షెడ్ ను కట్టించిన ప్రయాణీకులకు మేలుచేసిన వారగుదురు.

ఇట్లు
పాలెం గ్రామ ప్రజలు
తేది 23-10 63

వ్యభిచార నేరానికి జరిమానా

హైదరాబాద్, అక్టో 30

వ్యభిచార నిరోధకచట్టం క్రింద బిటులను ఆకర్షించడానికి ప్రయత్నించినదన్న నేరంపై వెంకమ్మకు నగర ఎనిమిదవ మేజిస్ట్రేట్ శ్రీ నరహరి రావు నిన్న రు. 20 జరిమానా విధించారు. సయిదాబాద్ లోని జగత్ టాకీస్ వద్ద ఆమెను పోలీసులు గత రాత్రి అరెస్టు చేశారు.

అంతర్ కళాశాలల సాంస్కృతికోత్సవాలు

డిసెంబరు మొదటివారంలో నిర్వహణకు నిర్ణయం

హైదరాబాద్, అక్టో 30

విద్యానగర్ లోని సెవన్ స్టార్స్ సిడికేటువారు అంతర్ కళాశాలల సాంస్కృతికోత్సవాలను డిసెంబర్ మొదటి వారంలో నిర్వహిస్తున్నట్లు తెలుస్తున్నది. నృత్య, సంగీత, నాటక పోటీలు ఈ సందర్భంగా యేర్పాటవుతాయి. ఈ ఉత్సవాల దిగ్విజయానికై పెద్దల సహాయ సంపత్తులకోసం ఒక సలహాసంఘాన్ని ఏర్పాటు చేశారు. అందు రాష్ట్ర మంత్రులు శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీ అలపాటి వెంకట్రామయ్య, శ్రీ ఎం. ఆర్. అప్పారావు విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. ఎస్. గుప్తా ఉన్నారు.

మొన్న సాయంకాలం రిట్జ్ హోటల్ లో ఈ సలహా సంఘ సమావేశం జరిగినప్పుడు సంస్థ పోషకులు శ్రీ అక్కినేని నాగేశ్వర రావు, ఇతరి శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు కూడా పాల్గొన్నారు. సంస్థ అధ్యక్షులు బి. ఏ. వి. శాండిల్య ఈఉత్సవాల ఆవశ్యకతను తెలియపరిచి వీటిని ఏటేటా నిర్వహించడానికి ఒక శాశ్వత సంఘం ఏర్పాటు కావాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీవారు ఈ సాంస్కృతికోత్సవాలకు ఆర్థిక సహాయం చేయాలని కూడా అభ్యర్థించబడింది. ఉత్సవాలు ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రాంగణములోను బహుమతి ప్రదానసభ రవీంద్ర భారతిలోను ఏర్పాటు చేయాలని తలపెట్టబడింది.

రాష్ట్ర సమాచార మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు పోటీలలో పాల్గొనే నాటికలు ఇతివృత్తం వివరణపత్రిపాదకం గానూ దేశఅత్యవసర పరిస్థితులను ప్రతిబింబించేదిగానూ వుండాలనిసూచించుచూ అప్పుడే నాటకోత్సవాలు ఒక మహత్తర కావ్యాన్ని సాధించినట్లవుతుందన్నారు.

ఈ ఉత్సవాల సందర్భంగా వొక ప్రత్యేక సంచికకూడా ప్రచురించబడుతుంది.

వచ్చే సంవత్సరానికి రేడియో లైసెన్సులజారీ

నవంబరు 1వ తేదీనుంచి ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టో 30

వచ్చే సంవత్సరానికిగాను (1964 వ సంవత్సరానికి) రేడియో లైసెన్సులు దేశంలో అన్ని ప్రాంతాలలో అన్ని తపాలా కార్యాలయాలలోనూ 1963 నవంబరు 1వ తేదీనుంచి జారీచెయ్యడం ప్రారంభిస్తారు. ఏవిధమైన సర్ చార్జీ చెల్లించవలసిన అవసరం లేకుండా 1964 జనవరి 31 వరకు లైసెన్సులు పునరుద్ధరించుకొనవచ్చును. ఆ తేదీ తర్వాత లైసెన్సు నిమిత్తం చెల్లించవలసిన రుసుముకాక నెలకు ఒక రూపాయి చొప్పున సర్ చార్జి విధించబడుతుంది.

లైసెన్సు పునరుద్ధరణ నిమిత్తం ఒక సంవత్సరానికి చెల్లించవలసిన రుసుము చెల్లించి ఆ రసీదుతో పాటు పాత లైసెన్సు చూపిస్తే వాటిని పునరుద్ధరించడం జరుగుతుంది. పాత లైసెన్సు పోయిన సందర్భాలలో ప్రత్యామ్నాయపు లైసెన్సు నిమిత్తం రెండురూపాయలు రుసుము చెల్లించి తమకు మొదట రేడియో లైసెన్సు జారీచేసిన తపాలా కార్యాలయంలోని రికార్డులతో సరిచూచి ప్రత్యామ్నాయపు లైసెన్సు ఇవ్వడం జరుగుతుంది. అటుతర్వాత వార్షికరుసుము చెల్లించి లైసెన్సు పునరుద్ధరించుకొనవచ్చును.

దక్షిణ ధ్రువానికి 700 మైళ్ళదూరం గడ్డకట్టిన మంచు సముద్రం-వెడెల్ సీ-నుండి దారి చేసుకుపోతున్న బ్రిటిష్ పరిశీలక నౌక.

ఖమ్మానికి ప్రణాళికా శాఖ ప్రాంతీయాధికారి రాక

(మా.వి.)

ఖమ్మం, అక్టో 30

రాష్ట్ర పంచవర్ష ప్రణాళికా శాఖ ప్రాంతీయాధికారి శ్రీ పి ఎస్. వాసుదేవరావు ఖమ్మం వచ్చిన సందర్భంగా జిల్లా పౌరసంబంధ శాఖాధికారి కార్యాలయంలో పత్రికా విలేఖరులు జిల్లా రచయితల గోష్ఠి జరిపారు.

శ్రీ రావు ప్రణాళికాంశాలను గురించి ముచ్చటించారు. జిల్లాలో సాహిత్యకృషిని గురించి తెలుసుకుని, తాము అభినందిస్తున్నామనీ, జిల్లారచయితల సంఘం కేవలం సాహిత్య విషయికంగానేకాక గ్రామీణ ప్రజలకు, రైతాంగానికి ఉపకరించే గ్రంథాలు కూడా ప్రచురించాలని అన్నారు. జాతీయావసర పరిస్థితిలో ఎంతో తోడ్పడతాయన్నారు. పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీ బి. పర్వతాలరావు కర్నలిస్టులను, రచయితలను శ్రీరావుకు పరిచయంచేశారు.

గనిత్రవ్వకంలో శిక్షణ

మూడుపథకాల ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టో 30

గనులత్రవ్వకానికి సంబంధించిన వివిధశాఖలలో నిబ్బందికి శిక్షణ గరిపేందుకు భారత గనులశాఖ మూడు పథకాలను ప్రారంభించింది. భూగర్భ శాస్త్రం, గనిత్రవ్వకం, డ్రిల్లింగు, సర్వే కార్యకలాపాలకు చెందిన పి శిక్షణ పథకాలు.

వినియుక్త భూగర్భ శాస్త్రంలో పోస్టుగ్రాడ్యుయేటు విద్యార్థులకూ, గనిత్రవ్వక శాస్త్రంలో పట్టభద్రులయిన వారికి తర్ఫీదుయిచ్చేందుకు 18 మాసాల శిక్షణ తరగతులు నిర్వహించే పథకం యిటీవల మంజూరు చేయబడింది. శిక్షణ కాలంలో అభ్యర్థులకు నెలకు రూ. 250 లు విద్యార్థి వేతనాలిస్తారు.

సీనియరు ఉద్యోగాలలోనూ, జూనియర్ ఉద్యోగాలలోనూ జేరే నిబ్బందికి డ్రిల్లింగు కార్యక్రమాలలో శిక్షణ గరిపేందుకు ఉద్దేశించబడినది రెండవపథకం. ఈ తరగతులలో శిక్షణ కాలం 74 నెలలు. శిక్షణ కాలములో సీనియర్ వర్గానికి చెందిన అభ్యర్థులకు నెలకు రూ. 150 లూ, జూనియర్ వర్గానికి చెందిన అభ్యర్థులకు నెలకు రూ 120లు చొప్పున విద్యార్థి వేతనమిస్తారు.

ఫోర్ మన్ లూ, సర్వేయర్లూ, బ్లాస్టర్లూ, మేట్ లూ, ఇతనుద్రయివర్లూ- వీరికి శిక్షణ గరిపేందుకు ఉద్దేశించబడినది మూడవ పథకం. శిక్షణ కాలంలో ఫోర్ మన్ లుగానూ, సర్వేయర్లుగానూ తర్ఫీదు పొందేవారికి నెలకు 80 రూపాయల చొప్పున, తక్కినవారికి నెలకు 60 రూపాయల చొప్పున వేతనమిస్తారు.

ఆయుర్వేద విశ్వవిద్యాలయం

కేంద్రానికి శుద్ధ ఆయుర్వేద విద్యాకమిటి సూచన

అహ్మదాబాద్, అక్టో 30

శుద్ధఆయుర్వేద అభివృద్ధికయి ఒక పాఠ్యప్రణాళికను సిద్ధంచేసి తగు సిఫారసుల చేయుటకు కేంద్రప్రభుత్వము నియమించిన కమిటి మన దేశములో ఆయుర్వేద విశ్వవిద్యాలయాన్ని స్థాపించుటకు కేంద్రము పూనుకోవాలని లేదా ఇట్టి విశ్వవిద్యాలయాన్ని స్థాపింపదలచే రాష్ట్రానికి సహాయపడాలని సిఫారసుచేసింది.

గుజరాత్ ఆరోగ్య కార్మికశాఖ మంత్రి శ్రీ మోహన్ లాల్ వ్యాస్ ఈ కమిటికి అధ్యక్షులు. ఇది తొంబది పేజీల రిపోర్టును కేంద్రప్రభుత్వానికి అందచేసింది.

కొత్తపల్లిలో శ్రమదానం

కొత్తపల్లి, అక్టోబరు 31

అర్మూరు తాలూకా ముక్కాల సమీపాన గల కొత్తపల్లి గ్రామలో యువజనసంఘం ఆధ్వర్యాన సర్ పంచ్ శ్రీ పి. నాగయ్య యువజన సంఘాధ్యక్షుడు శ్రీ జి. రాజారాం ఆధ్వర్యమున శ్రమదాన కార్యక్రమం విజయదమి నాడు నిర్వహించబడిది.

శ్రీ కవిరాజ మోహన్ పట్టాభిషేకము

విజయవాడ, అక్టో 30

కృష్ణాజిల్లా ఆయుర్వేద మండలి కార్యదర్శి శ్రీ అవనిగడ్డ నాగభూషణము గారు యీ క్రింది ప్రకటన చేయుచున్నారు.

జరిగిన చాదాపు 12 సంవత్సరముల ఆయుర్వేద అభివృద్ధి కార్యక్రమములలో ప్రధానత్వము వహించి బహుముఖా ప్రజ్ఞావిశేషములతో ఉద్యమము నిర్వహించి, ప్రజా గౌరవము సముపార్జించిన ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహా మండలి ప్రధాన కార్యదర్శియు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆయుర్వేద బోర్డుఉపాధ్యక్షులును కవిరాజ పత్రికా సంపాదకులును శ్రీ లక్ష్మీపతి ఆయుర్వేద గురుకులప్రధాన నిర్వాహకులును నగు శ్రీ కవిరాజ మోహన్ పట్టాభిషేకోత్సవము జరుపుటకు కృష్ణాజిల్లా ఆయుర్వేద మండలి యత్నించుచున్నదని ఇందుకు దేశములోగల వైద్యులందరు తోడ్పడవలెనని కోరుచున్నాను.

హైదరాబాద్ టెలిఫోన్ డిస్ట్రిక్టు

హైస్కూల్ క్లర్కుల వర్గమునకు రిక్రూట్ మెంట్ కొఱకు దరఖాస్తులు కోరబడుచున్నవి. (వేతనం రు. 110-4-150-5-175-ఇ. బి. 6-205-ఇ. బి. 7-240 మరియు మామూలు అలవెన్సులు) మహిళలు కూడా అర్హులు. విద్యా యోగ్యతలు: మేట్రిక్యు లేక సమానమైన పరీక్ష లేక హయ్యర్ సెకండరీ పరీక్ష లేక సమానమైన పరీక్ష. వయస్సు: 1-7-1963 కు 18 సం॥ పూర్తయి 23 సం॥ పూర్తికాని వయస్సు వుండవలెను. అనగా అభ్యర్థి 2-7-1940 నుండి 1-7-1945 (రెండు రోజులు కలుపుకొని) మధ్యన జన్మించియుండవలెను. నిమ్నజాతులు, కొండతరగతులు అభ్యర్థులకు 5 సం॥ ఎక్కువ వయస్సు సడలింపబడును. అభ్యర్థులకు సూచనలతో వివరింపబడిన వ్యక్తులు కొన్ని వర్గములకు కూడా ఎక్కువ వయఃపరిమితి సడలింపు గలదు.

అర్హులైన అభ్యర్థులు 2వ పేరాలో పేర్కొనబడిన పరీక్షలో పొందిన మార్కుల అగ్రిగేట్ శాతము పద్ధతులపైన మెరిట్ ప్రకారం మరియు ఉన్నత విద్యలకు స్పోర్ట్సుకు బోనస్ మార్కులు నిమ్నజాతులు కొండ తరగతుల రిజర్వేషనుబట్టి ఎన్నికజరుగును. అంచనా ఖాళీలు 25, వీటిలో నుండి నిమ్నజాతులకు 5 పదవులు కొండ తరగతులకు 6 పదవులు రిజర్వు చేయబడి యున్నవి. మార్పునుబట్టి ఖాళీల సంఖ్య వుండును.

ఎన్నికయిన అభ్యర్థులకు నియామకమునకు పూర్వం 3 మాసములు శిక్షణ నివ్వబడును. శిక్షణ కాలంలో నెలకు రు. 50/- టి.ఎ. యివ్వబడును. గ్రేడులో భాయపరుచుటకు పూర్వం డిపార్టుమెంటు నిబంధనలు. రెగ్యులేషన్ల ప్రకారం ఇంగ్లీషులో పరీక్షకు హాజరయి ప్యాసు- కావలెను.

అభ్యర్థులు నిర్ణీత దరఖాస్తు ఫారములను డిస్ట్రిక్టుమేనేజర్ టెలిఫోన్స్, హైదరాబాద్-1 కార్యాలయం నుండి ఉచితంగా పొందవచ్చును. పూర్తి చేసిన దరఖాస్తులను కోరబడిన డాక్యుమెంట్లు జతపరచి నేరుగా కాని లేక సమీపమున గల ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి ద్వారా కాని లేక ప్రభుత్వోద్యోగులయివున్న యెడల తమ కార్యాలయాధికారుల ద్వారా కాని పైవారి కార్యాలయమునకు 30-11-63 లోపు అందజేయవలెను. సరిగా లేని దరఖాస్తులు, గడువు దాటిన తరువాత వచ్చే దరఖాస్తులు నిరాకరించబడును.

DA-XVII (509)/63.

రేపే ఉ॥ 11 గం. లకు గొప్ప విడుదల



తా: భానుమతి, ఎస్. వి. రంగారావు, జానకి, హర్ నాథ్.

కమల్ — హైదరాబాద్
అజంతా — సికింద్రాబాద్
శ్రీనివాస్ — వరంగల్

శుక్ర, శని, ఆది 4 ఆటలు: ఉ॥ 11-00, 2-30, 6-00, 9-30.

—శ్రీ ఫిల్మ్స్ విడుదల.

సికింద్రాబాద్ లయన్స్ క్లబ్

సేవా కృత్యముల సహాయార్థం మేటి చలన చిత్రం.

బి. ఎస్. రంగాస్:

ప్యార్ కియాతో డర్నా క్యా

నేడు ఉదయం 9-30 గంటలకు

నౌరంగ్-హైదరాబాద్.

రేట్లు: రు. 7/- 5/- 2/- మాత్రమే.

థియేటర్ పద్ధతి రేట్లు అభించును.

రేపు ఉదయం 9-30 గంటలకు
నౌరంగ్ లో గొప్ప విడుదల

విక్రం ప్రొడక్షన్స్ (మద్రాస్)

"ప్యార్ కియాతో డర్నా క్యా"

తా: పద్మినీదేవి, బి. సరోజాదేవి, ప్రాణ్, సుధాఖోటె, ఆగ, పృథ్వీరాజ్ కపూర్, ఓంప్రకాష్, హెలెన్, నజీర్ హుసేన్.

నిర్మాణం: మరియు దర్శకత్వం:
బి. ఎస్. రంగా.

సంగీతం: రవి. పాటలు: షకీల్.

నౌరంగ్- హైదరాబాద్, పర్ కండిషన్లు.
రేపు 5 ఆటలు: 9-30, 12-30, 3-30, 6-30, 9-30
శని, ఆదివారములు 4 ఆటలు

మనోహర్- సికింద్రాబాద్.
శుక్ర, శని, ఆది 4 ఆటలు:
12-30, 3-30, 6-30, 9-30

నౌరంగ్ లో మాత్రమే ఉ॥ 11-00 నుండి 1-00 గం. మరియు ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగ్.

—ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

రేపు మధ్యాహ్నం 12-30 కు మహత్తరమైన విడుదల

ఆకర్షణీయమైన 9 ఈస్టుమన్ కలర్ రీల్స్ మరియు శ్రావ్యమైన 8 పాటలతోనిండిన గాథాచిత్రం

ఎవరెస్టు పిక్చర్స్:

సునేరి నాగిన్

దర్శకత్వం: బాబూభాయ్ మిస్త్రీ.
సంగీతం: కళ్యాణ్ జీ ఆనంద్ జీ.

రాయల్ — హైదరాబాద్
కృష్ణా — హైదరాబాద్

—శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

నేడే సా॥ 3-25 కి మ్యాట్నీతో ప్రారంభం

నేడు 3 ఆటలు: 6-00 మరియు 9-30 గం॥

శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 11-00, 2-30, 6-00

మరియు 9-30 గం॥



: తారాగణం :

* కృష్ణకుమారి
* కాంతారావు
* రాజనాల
* చదలవాడ
* లంకాసత్యం
* బాలకృష్ణ
* రమాదేవి
* రాజశ్రీ
* బృందావనం
* సత్యనారాయణ
* విశ్వనాథం
* రామకృష్ణ
* ముక్కామల
* బేబి సోమ
* బాబు

విశాల్ ప్రొడక్షన్స్ వారి

గుప్పెడు మనసు

పూర్ణా థియేటర్

రచన జి.కె.మూర్తి
సంగీతం కోదండపాణి
తెమోరా రవికాంత్
కో-డైరెక్టర్ ఎస్.డి.లాల్
నిర్మాత:దర్శకుడు: విఠలాచార్య

అశోక్ — హైదరాబాద్
రాజేశ్వర్ — సికింద్రాబాద్
లక్ష్మి — వరంగల్

తదుపరిమార్పు:

ప్రేక్షకులకు గమనిక: రాజేశ్వర్ టాకీస్ లో మాత్రమే మార్చబడిన ప్రవేశపు రేట్లు: 0-50, 0-80, 1-20, 1-50, 2-35, 3-0.

Edited Printed and Published by N. Narotham Reddy M. A.
for the Golkonda Publications Ltd at Golkonda
Printing Press, Hyderaba A. P.